మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 91 | 25 బుధవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

- డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు
- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి24నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

## కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్,నేషనలిస్ట్ వాయిస్**



జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు.

# ఎంతకాలం ఉంటానో తెలియదు అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

## నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

**వాషింగ్టన్,ఫిబ్రవరి24నేషనలిస్ట్ వాయిస్**

నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు.



# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు



## - అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ

## - మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్

**భోపాల్,ఫిబ్రవరి24నేషనలిస్ట్ వాయిస్**

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

## - ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా

## - తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'

## - 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి24నేషనలిస్ట్ వాయిస్**





తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా ఎంపీ అరవింద్...

ఉక్రెయిన్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా ఎంపీ అర్వింద్ నియామకం తెలంగాణ నుండి టీం లీడర్లుగా ముగ్గురికి అవకాశం పార్లమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉక్రెయిన్ దేశానికి సంబంధించిన పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నియమితులయ్యారు. ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్ ద్వారా భారత్ మరియు ఉక్రెయిన్ దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం, అలాగే విద్య, వాణిజ్యం, సాంస్కృతిక రంగాలలో సహకార అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్వింద్ టీం లీడర్ గా ఉన్న ఈ గ్రూపులో

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ - రాజ్యసభ ఎన్,వో,యం,
లక్ష్మీకాంత్ పప్పు నిషాద్ - లోక్‌సభ ఎస్పీ,
అమర్ శరద్రావ్ కాలే - లోక్‌సభ ఎన్సిపి ఎస్పి,
ఖలీలుర్ రహమాన్ - లోక్‌సభ ఏఐటీసీ,
హనుమాన్ బేనివాల్ - లోక్‌సభ ఆర్,ఎల్,పి,
డా. ప్రభా మల్లికార్జున్ - లోక్‌సభ ఐ,ఎన్,సి,
శివమంగళ్ సింగ్ తోమర్ - లోక్‌సభ బిజెపి,
ఐ,ఎస్. ఇన్‌బదుర్తై - రాజ్యసభ ఏఐ,ఏడి,ఎంకె,
రణదీప్ సింగ్ సుర్జేవాలా - రాజ్యసభ ఐ,ఎన్,సి,
సదానంద్ మ్హాలు తనవాడే - రాజ్యసభ బిజెపి సభ్యులుగా ఉన్నారు.

ఈ ప్రతిష్టాత్మక బాధ్యతకు ఎంపిక కావడం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం అర్వింద్ ధర్మపురి ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచుతారని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రధాని మోదీ గారికి, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా గార్కి, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు లకు ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు.కాగా



తెలంగాణ నుంచి కువైట్ టీం లీడర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఒమన్ టీం లీడర్ గా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ టీం లీడర్లుగా ఎంపికయ్యారని అన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సంపేట శాసనసభలు దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ 24 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ సిపి ఆదేశాల మేరకు ప్రతి నెల చివరివారం నిర్వహించే అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. వాహనదారులు వాహనాలు నడిపే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వలన ప్రమదాల బారిన పడకుండా ఉండవచ్చని, రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాలని అన్నారు.

అనంతరం స్థానిక ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ వాహన దారులు పాటించవలసిన ట్రాఫిక్ నిబంధనలు, వాటిని అతిక్రమిస్తే జరిగే పరిణామాలపై వివరించారు. హెల్మెట్ ధరించడం మీ ప్రాణ రక్షణ కోసం, మీ కుటుంబం కోసమని అన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగం కంటే గమ్యం ముఖ్యమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినచో చట్టపరమైన శిక్షలు తప్పవని అన్నారు.



# రేణుక ఎల్లమ్మ ఆలయంలో మొక్కులు సమర్పించిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-24 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మొక్కులు సమర్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం చేసిన గౌడ కులస్తులకు అభినందనలు తెలుపుతూ ఎల్లమ్మ తల్లి అనుగ్రహం గౌడ కులస్థులకు, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, త్వరలోనే గుడి ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ ఎంపిటిసి మండల రమేష్, కొండల్ రావు, మాధవరావు, గౌడ కుల పెద్దలు బుర్ర బాణయ్య, బాలసాని శ్రీనివాస్, మూల హరీష్, బాలసాని సురేష్, మారేడు గొండ సధి,పడాల శంకర్, వెగోళపు మల్లికార్జున్, తాళ్లపల్లి రాజు, పొన్నం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ రావు, ఎలిగేటి సధి,ఆకుల నగేష్, కల్లెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు..



# దేవుల తండా లో వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడం - గ్రామ సర్పంచ్ దేవుల నాయక్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేటలోని దేవుల తండా గ్రామంలో గ్రామానికి ప్రజలకు సరఫరా అయ్యే వాటర్ ట్యాంక్ గ్రామ సర్పంచ్ దేవుల నాయక్ ఆధ్వర్యంలో శుభ్రపరచడం జరిగింది. గ్రామంలోని ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని. ఓహెచ్ వాటర్ ట్యాంక్ గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రపరచడం జరిగింది.అధే విధంగ గ్రామం లో వాడ వాడ ల బ్లీచింగ్ పౌడర్ చ లడం జరిగింది .

# ప్రధానమంత్రి క్రీడా మహోత్సవాలను విజయవంతం చేయాలి

### బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి క్రీడా మహోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పీఎం క్రీడా మహోత్సవ కోఆర్డినేటర్ దురిశెట్టి సంపత్, మాచర్ల కుమారస్వామి, బొమ్మగాని సతీష్ హాజరయ్యారు. అనంతరం క్రీడా మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా నైపుణ్యం గల క్రీడాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని వారిలో ప్రతిభను మెరుగుపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కర్ణ కంటి నరేష్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్  తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి

### నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి కొండా సురేఖ.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి**

**ఫిబ్రవరి 24**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

**ఆలయ అభివృద్ధి పనుల వివరాలు**

శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. వ ం ప శ మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు. నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు..విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక



దృష్టి చెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.. భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మెర గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర సందర్భంగా 18న జరిగిన ఘటనలపై నమోదైన కేసులు - జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ ఐపీఎస్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర సందర్భంగా 18-02-2026 న జరిగిన ఘటనలపై నమోదైన కేసులు, శిశు మృతి దర్యాప్తు విషయమై జిల్లా పోలీస్ శాఖ క్రింది వివరాలను తెలియజేస్తోంది.

**ఘటన వివరణ :**

తేదీ:18-02-2026 రాత్రి సుమారు 8.30 గంటలకు కుమ్మెర గ్రామానికి చెందిన ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి (42) ఆలయ క్యూ నిర్వహణలో ఉండగా,చిలికేశ్వరం చంద్రకళ ఏ చాకలి కర్రెమ్మ మరియు బౌరమ్మ క్యూ లైన్ ను దాటేందుకు ప్రయత్నించారని, ప్రశ్నించగా అవమానకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. అనంతరం చిలికేశ్వరం గణేష్ (బౌరమ్మ మేనల్లుడు) శ్రీనివాస్ రెడ్డిపై దూషణలతో కూడిన ఆడియో క్లిప్ గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో ప్రచారం అయినట్లు పేర్కొన్నారు. తర్వాత గణేష్‌ను ప్రశ్నించిన సమయంలో రాయి తో దాడి చేసి తలకు గాయ పరిచినట్లు, గణేష్‌తో పాటు అతని బంధువులు ఆశీర్వాదం, కీర్తి కలిసి శ్రీనివాస్ రెడ్డి మరియు మధ్యవర్తి సంగం విష్ణువర్ధన్ రెడ్డిపై దాడి చేసినట్లు ఆరోపణల మేరకు జతీ. చీశీ. 53/2026 బ/o 118(1), 352 తీ/ష 3(5) దీచీూ కింద నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అదే రోజు రాత్రి సుమారు 9.30 గంటలకు చిలికేశ్వరం గణేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు మరికొంతమంది (శ్రీను, ఎస్. మధు, సతీష్ రెడ్డి, పవన్, కన్నీ, శ్రీకాంత్ రెడ్డి, నరేష్) తమ కుటుంబ సభ్యులపై దాడి చేసి దూషించారని ఫిర్యాదు చేశారు. మొదట జనరల్ డైరీలో నాన్ కాగ్నిజబుల్‌గా నమోదు చేసి, కోర్టు అనుమతి (ఐఅం.చీశీ. 260/2026, తేదీ 23-02-2026) అనంతరంజతీ. చీశీ. 66/2026 బ/o 115(2), 352 తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**శిశువు మృతి :**

తేదీ:21-02-2026 ఉదయం 6.00 గంటలకు చిలికేశ్వరం మౌనిక (గణేష్ భార్య) తమ రెండు నెలల పాప స్పందించకుండా ఉండటంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనుమానాస్పద మృతిగా జతీ. చీశీ. 60/2026 బ/o 194 దీచీూూ కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం షార్ట్ ఒపీనియన్ ప్రకారం శరీరంపై ఎటువంటి బాహ్య లేదా అంతర్గత యాంటీమార్టం గాయాలు కనిపించలేదు. తుది మరణ కారణం ఎఫ్ఎస్ఎల్ హిస్టోపాథాలజీ నివేదిక అనంతరం వెల్లడించబడుతుంది. అదనపు ఆరోపణలు కొత్త కేసు నమోదు:

తేదీ:22-02-2026 న మౌనిక అదనపు ప్రకటనలో 18-02-2026 ఘటన సమయంలో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి తదితరులు గణేష్‌ను ఒక గదిలో బంధించి ఇనుప రాడ్లు, కొబ్బరికాయలతో దాడి చేశారని, ఆ సమయంలో జరిగిన తోపులాటలో సంగం మధు రెడ్డి తన శిశువును తన్నడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు ఆరోపించారు. ఈ మేరకు జతీ. చీశీ. 61/2026 బ/o 115(2), 109(1), 352, 351(2) తీ/ష 3(5) దీచీూ మరియు ూజ/ూ (ూూూ) చట్టం సెక్షన్లు 3(1)(తీ), 3(1)(o), 3(2)(ఙ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అరెస్టులు పరారీలో ఉన్న నిందితులు: 23-02-2026 నూ1 శ్రీనివాస్ రెడ్డి,A2 మధుసూదన్ రెడ్డి,,A3 శ్రీకాంత్ రెడ్డిలను అరెస్ట్ చేసి న్యాయస్థానానికి హాజరుపరచగా న్యాయ హిరాసత్‌కు పంపించారు. మిగతా నిందితులు ,A4



విష్ణువర్ధన్ రెడ్డి,నూ5 కన్నీ రెడ్డి,,A6 కటికె నరేష్,,A7 తుకారం రెడ్డి,,A8 సతీష్ రెడ్డి,,A9 మాధవ్ రెడ్డిపరారీలో ఉన్నారు. వీరి పట్టుకోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. కుల వివరాలు: ఫిర్యాదుదారు మౌనిక కుల వివరాలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈ విషయంలో ఎంఆర్ఓ కార్యాలయానికి నివేదన పంపించబడింది. సంబంధిత శాఖ నివేదిక కోసం వేచి చూస్తున్నారు. ఉన్నతాధికారుల పరిశీలన: జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ ఐపీఎస్ మరియు డీఎస్పీ శ్రీనివాస్ కుమ్మెర గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దర్యాప్తు కొనసాగుతోంది. చట్టం ప్రకారం నిందితుల పై కఠిన చర్యలు తీసుకోబడతాయనీ తెలిపారు.

# ఇంటర్, టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు

### ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు,

### పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో టెన్త్, ఇంటర్ పరీక్షలపై సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ డడ.. పదో తరగతి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూడడడ. ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కి కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలుకు ప్రథమ సంవత్సరం 7,557 మంది, ద్వితీయ



సంవత్సరం పరీక్షలకు 7,616 మంది కలిపి మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరించారు.

పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16, వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 10,683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 5,264 మంది బాలురు, 5,394 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 257 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల మరియు ఇతర మాధ్యమాల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించామని వివరించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు, పరీక్షలు సజావుగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కొనసాగుతున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్ఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి ప్రభుత్వ ధ్యేయం

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం

## గ్రామ సర్పంచ్ విజయ-కృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఇంద్రమ్మ ఇల్లు పథకంలో భాగంగా అప్పాయిపల్లి గ్రామంలో చెంచు వాళ్లకు మొత్తం 38 ఇంద్రమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. ఇట్టి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేయడం జరిగినది. గ్రామ సర్పంచ్ విజయకృష్ణ ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, .కార్యదర్శి వెంకటేష్, వార్డ్ మెంబర్స్ సలేశ్వరం, పద్మ నరేష్ ఇందిరమ్మ ఎల్లస్వామి గోస్కి నరేష్ లక్ష్మీపార్వతి సురేష్ రాజు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగిలి నిరంజన్ గ్రామ పెద్దలు గోవర్ధన్ సలేశ్వరం గ్రామస్తుల పాల్గొనడం జరిగింది



# ఎన్నికలు వస్తేనే ప్రాజెక్టు గుర్తుకు వస్తుందా?

## బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్ ఫిబ్రవరి24 నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కూడా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఎన్నికలు వస్తేనే గౌరవెల్లి ప్రాజెక్టు గుర్తుకు వస్తుందా? అని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ప్రశ్నించారు? మంగళవారం మండలంలోని పోతారం (ఎస్) గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు, త్రాగునీరు అందిస్తామని మాట్లాడిన మాటలు ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పటివరకు తట్టెడు మట్టి పోయలేదని విమర్శించారు. ప్రాజెక్టుకు చిక్కులు ఉన్నాయని చెప్తున్నారు తప్ప వాటిని ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని అన్నారు. సమావేశాలలో ప్రతిసారి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలను మభ్యపెట్టడానికి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుందని అన్నారు. రానున్న జిల్లా పరిషత్ ఎన్నికలను ఉద్దేశించి గౌరవెల్లి ప్రాజెక్టు కోసం ఎన్ని నిధులైన కేటాయించి పనులు పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా మాట్లాడిస్తున్నారే తప్ప ఏమీ లేదన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాలు మాత్రమే ఉందని, ప్రాజెక్టు వరద కాలువల నిర్మాణం కోసం భూసేకరణ ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ చూపి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఈ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, పెసరు శ్రీనివాస్, యాస శ్రీనివాస్, అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.



# పరిహారాలు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయండి

**హుస్నాబాద్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**



గౌరవెల్లి ప్రాజెక్టు కోసం భూములు, ఇండ్లు సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు రావలసిన పరిహారాలు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేయాలని భూనిర్వాసితుడు బద్దం శంకర్ రెడ్డి అన్నారు. సుమారు 50 ఎకరాలకు రావాల్సిన పరిహారం, బావులు, కట్టడాల పరిహారం మరియు 60 మంది ఆడపిల్లలకు రావలసిన ఆర్అండ్ఆర్ ప్యాకేజ్, అలాగే కొంతమంది ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లిస్టులో పేరు తప్పిపోయి ప్యాకేజీ రానివారు ఇలాంటి నిర్వాసితులందరూ ఇండ్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఒకేసారి రూ.5 లక్షలు ఇవ్వవలసి ఉంది. ఇన్ని రకాల పరిహారాలు ఎప్పుడు ఇస్తారో మీటింగ్ లో చర్చించి వెల్లడిస్తే పరిహారాల కోసం ఎన్నో రకాలుగా పోరాడి కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న నిర్వాసితులు కూడా సంతోషపడేవారని ఆవేదనతో చెప్పారు. నిర్వాసితులు ఎప్పుడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా లేరు కానీ వారికి రావలసిన న్యాయమైన, చట్టప్రకారం ఇవ్వవలసిన పరిహారాలు ఇప్పించగలరని మాత్రమే కోరుతున్నారని వెల్లడించారు. నిర్వాసితులకు ఇవ్వవలసిన పరిహారాలు ఇచ్చినచో నిర్వాసితులు వేసిన అన్ని రకాల కేసులు వాపస్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, గత ప్రభుత్వం నిర్వాసితులకు ఇవ్వవలసిన పరిహారాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెట్టి గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చి ప్రాజెక్టు పనులు ఆపేసింది. కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా అందరికీ అన్ని రకాల పరిహారాలు ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# పంచాయతీలలో " షాడో" సర్పంచుల పెత్తనం

## పేరుకు మాత్రమే మహిళా సర్పంచులు- సర్పంచ్ సీటుపై భర్తల పెతనం

## సర్పంచి మహిళ ఉండగా, వారి స్థానలో సీటుపై భర్త

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

మహిళలు రాజకీయాల్లో రాణించాలని, నిర్ణయాధికారాల్లో భాగస్వాములు కావాలని ప్రభుత్వం స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తే, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామం లో గత 20 రోజుల క్రితం గ్రామపంచాయతీ తనిఖీ లో భాగంగా మండల ఎం పి ఓ రాముడు గ్రామపంచాయతీ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆ క్రమంలో సర్పంచి మహిళ ఉండగా, వారి స్థాన లో వారి భర్త సీటుపై కూర్చున్నారు. ఇదేమిటి మహిళ సర్పంచి అయితే దర్జాగా భర్త సీటుపై కూర్చోవడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు నాయకులు. చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో మహిళలకు సర్పంచుగా అధికారికంగా బాధ్యతల్లో ఉన్నప్పటికీ, వాళ్లు పేరుకే సర్పంచ్ మిలిగిపోతున్నారు. వాళ్ల భర్తలు 'షాడో' సర్పంచ్ గా మారి అధికారులపై పూర్తి స్థాయిలో పెత్తనం చలాయిస్తుండటం ఇప్పుడు నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల లో హాట్ టాపిక్ గా మారింది.

**ప్రభుత్వ కార్యాలయాల్లో వాళ్లదే హవా..??**

పంచాయతీ కార్యాలయం మొదలుకొని మండల స్థాయి కార్యాలయాల వరకు సర్పంచుల భర్తలు గ్రామ పంచాయతి జోక్యం మితిమీరిపోతోందని విమర్శలు వస్తున్నాయి. అధికారులతో సమీక్షా సమావేశాల్లో సర్పంచుల కంటే భర్తలు చురుగ్గా పాల్గొంటూ అధికారులకు హుకుం జారీ చేస్తున్నట్లు సమాచారం అధికారులు కూడా సర్పంచ్ తో కాకుండా భర్తతోనే సంప్రదింపులు జరపాల్సి రావడం గమనార్హం.

**సంతకాలకే పరిమితమా మహిళా సర్పంచులు..??**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్పంచ్ స్వయంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం. సర్పంచులు కేవలం సంతకాలకే పరిమితమైతారే మో..?? అని ఆరోపణలు



బలంగా వినిపిస్తున్నాయి. భర్త నీడలో సాగుతున్న ఈ పాలన వల్ల గ్రామ సమ స్యలపై మహిళా సర్పంచులకు అవగాహన కల్పించే అవకాశం లేకుండా పోతోందని, ఇది మహిళా సాధికారతను అపహాస్యం చేయడమేనని వివిధ గ్రామాలలో స్థానికులు అనుకుంటున్నారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..??**

సర్పంచ్ భర్తలు లేదా ప్రతినిధులు అధికారిక పనుల్లో జోక్యం చేసుకోకూడదని పంచాయతీ రాజ్ చట్టం స్పష్టంగా చెబుతోంది. ఒకవేళ భర్తల పెత్తనం ఉంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో జిల్లా కలెక్టర్లు కూడా ఆదేశాలు జారీ చేశారు. కానీ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మాత్రం ఈ నిబంధనలు తుంగలో తుక్కపడుతున్నాయని విశ్వసనీయమైన సమాచారం. ఇట్టి విషయంపై అచ్చంపేట ఎమ్మెల్యే. జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి, తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేషనల్ హైవే రోడ్డు పనుల దగ్గర భవన నిర్మాణ కార్మికులకు అవగాహన

## నాగర్కర్నూల్ జిల్లా లేబర్ ఆఫీసర్ రాజకుమార్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

నేషనల్ హైవే రహదారి కొల్లాపూర్ చౌరస్తా వలపట్ల రహదారిలో రోడ్డుపనులు చేసేందుకు కూలీలు భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ బి వో సి కార్డు కు అప్లై చేసుకోవాలని జిల్లా లేబర్ అధికారి రాజకుమార్ మంగళవారం రహదారి దగ్గర పనిచేస్తున్న కూలీల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేస్తుండగా ఎలాంటి ప్రమాదం జరిగిన వారికి ప్రభుత్వ నుండి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని సూచించారు.



# రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలపై దాడులు జరిగితే వాటిని తీవ్రంగా పరిగణిస్తాం

## తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**


నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కుమ్మెర గ్రామ శివాలయంలో జరిగిన ఘటనపై రెండు నెలల చిన్నారి బలైపోవడం అత్యంత విషాదకరమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్లు రాపోలు జయప్రకాశ్, టీ.సురేందర్, బాలలక్ష్మి, సభ్యులతో కలిసి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ గ్రామాన్ని సందర్శించి, ఘటన జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ వద్ద జరిగిన ఘటన ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరిగిన వివరాలను కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో చిన్నారి ఘటన జరిగిన పూర్వాపరాల వివరాలపై ఆరా తీశారు. ఘటన జరుగుతున్న సందర్భంగా హోంగార్డు చిత్రీకరించిన వీడియోను డి.ఎస్.పి బురి శ్రీనివాసులు వీడియోను ఫోన్లో కమిషన్ చైర్మన్ కు చూపించారు. గ్రామంలో రెండు నెలల చిన్నారి సమాధిని సందర్శించి సమాధి వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం చిన్నారి తల్లిదండ్రులు గణేష్ మౌనికల ఇంటిని సందర్శించినారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాట్లాడుతూడడడ. మల్లన్న జాతరకు సుమారుగా 10,000 మంది భక్తులు వచ్చారని అధికారులు తమ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కొమ్మెర ఘటనను రాష్ట్ర బీసీ కమిషన్ అత్యంత ప్రాధాన్యత తీసుకున్నట్లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖను పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని కోరినట్లు తెలిపారు. నివేదికలు అందిన తర్వాత ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తరపున సమగ్ర నివేదికను పంపనున్నట్లు కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ సందర్భంగా వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాల హక్కులను రక్షించడం కమిషన్ బాధ్యత అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిందితులు ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల రాష్ట్ర బీసీ కమిషన్ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. దోషులను ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాల్సిందేనని, పోలీసులు పారదర్శకంగా దర్యాప్తు చేసి నిజానిజాలను వెలికితీయాలని ఆయన ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులవివక్షకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో సమానత్వ భావన పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గత మూడు రోజులుగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను రాష్ట్ర బీసీ కమిషన్ దృష్టికి వివరంగా తీసుకువచ్చారు.



# ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి రావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక

**వెల్గటూర్ ఫిబ్రవరి24 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో గౌడ కులస్థుల ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం & పట్నాలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వెల్గటూర్ గౌడ కుల సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి చేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు బందెల ఉదయ గౌడ్, బందెల నరేష్ గౌడ్, మెరుగు అశోక్ గౌడ్, సత్తన్న గౌడ్, శేఖర్ గౌడ్, సాయికిరణ్ గౌడ్,సంజయ్ గౌడ్,కిట్టు గౌడ్, భూమయ్య గౌడ్,బట్టు కిట్టు గౌడ్ గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్ తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి

నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి కొండా సురేఖ.

**హైదరాబాద్/వేములవాడ,నేషనలిస్ట్ వాయిస్**

సచివాలయంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి సమీక్ష నిర్వహించారు.మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు మంత్రి ఆదేశించారు. వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పనుల వివరాలు శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. వ ు ఎ ే మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు.నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.. అందులో భాగంగా తొలుత తన వంతుగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయల విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు..విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు..భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిచెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.. క్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు.రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, ా==ణ జూ రమాదేవి తదితర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణరావు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఇప్పటికే ఇంటర్ పదో తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి బుధవారం నుంచి జిల్లాల్లో మొత్తం 12,653 మంది విద్యార్థులు హాజరువుతున్నట్లు తెలిపారు. వారిలో ప్రథమ సంవత్సరం 6,216 మంది విద్యార్థులు, 6,437 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 25 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 37 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7, 228 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాలుగా



పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద, ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అంజయ్య, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదవారి ఆత్మ గౌరవ ప్రతీక: మంత్రి జూపల్లి కృష్ణారావు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్లు పేదవారి ఆత్మ గౌరవ ప్రతీక అని లిప్రోహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లి పేర్కొన్నారు. మంగళవారం మందాపురం, కొత్తపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహ ప్రవేశం సందర్భంగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కొత్తపేట, బహదూర్ గూడెంలో గ్రామ పంచాయతీల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లెల అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ పేద కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించామని వివరించారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీని విజయవంతంగా అమలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడిగా నిలిచారని మంత్రి కొనియాడారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో దేశం మెచ్చే స్థాయిలో తెలంగాణ!

**-ఆడబిడ్డల కళ్యాణం తో తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం వెల్లు విరియాలి!**

**- చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-24 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన తొంభై తొమ్మిది మంది లబ్ధిదారులకు తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగువందల ఎనభై నాలుగు రూపాయలు విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో మూడు వందల ముప్పై మూడు రేషన్ కార్డులను అందించామని ఎనిమిది వందల ఇరవై నాలుగు కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. అలాగే నూతనంగా నమోదైన మూడు వేల నాలుగు వందల యాభై రెండు కుటుంబాలు కాగా నాలుగు వేల ఏడు వందలు నమోదయాయని తెలిపారు. మండలంలో కొత్తగా రేషన్ కార్డులు ఇరవై రెండు వేల నూట యాభై రెండు అందించామన్నారు. పూర్తిగా కుటుంబ సభ్యుల సంఖ్య అరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు ఉన్నారని తెలిపారు. మండలంలో ప్రతినెల మూడు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల యాభై ఆరు క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి సుల్తానాబాద్ మండలాన్ని భ్రష్టు పట్టించిందని ఇక్కడ ఉన్న ప్రతి కార్యాలయాన్ని తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర గత పాలకులదన్నారు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి డెబ్బై శాతం సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ ఇరవై ఆరు వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిందన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో ఎనభై శాతం కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, రైతు బీమా, రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు తోపాటు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో ఇరవై ఒకటి కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యే విధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులను విస్మరించి కాంగ్రెస్ ను ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, , తాహసిల్దార్ బషీరుద్దీన్,కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, అమిరి శెట్టి రాజలింగం పన్నాల రాములు,పట్టణ పదిహేను





వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమత, గరిగే శోభారాణి, బాకం సాయికుమార్, ఉట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరి శెట్టి,శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు..

# బిజెపి కౌన్సిలర్ ను సన్మానించిన బిజెపి మహిళా నాయకురాలు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి ఆధ్వర్యంలో 26వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన విజయ్ కుమార్ ని సన్మానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా, కార్యదర్శి సరోజ ,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు సూగూరులక్ష్మి కవిత పాల్గొన్నారు



# కుమ్మెర ద్రోహులను భారత శిక్షాస్మృతి లో ఉన్న చట్టాలన్నీ పెట్టి శిక్షించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

**దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేసిన సిపిఐ**

**అడ్డుకున్న పోలీసులు తీవ్ర తోపులాట ఉద్రేకత**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన దురదృష్టకర ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తలపెట్టిన నిరసన కార్యక్రమం ఉధృత్యుత్తతకు దారితీసింది సిపిఐ జిల్లా కార్యాలయం నుండి కుల ఉన్మాద దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి అంబేద్కర్ చౌరస్తాలో దాన్ని తగలబెట్టే ప్రయత్నం సిపిఐ శ్రేణులు చేశారు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది .ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించిన సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుమ్మెర నిందితులను శిక్షించాలని బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు తదనంతరం నిరసన శిక్షణ శిబిరం లోకి వెళ్లి అక్కడ సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో కులం కంపు చెలరేగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకరికి మస్కా బన్నులో మతం కనిపిస్తుందని మరొకరికి రెండు నెలల పసిపాపలో కులం కనిపిస్తుందని మనుషులు ఎటువైపు వెళుతున్నారు అర్థం కావడం లేదన్నారు కారణాలు ఏవైనా జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరం దుర్మార్గంతో కూడిన ఒక తల్లి కడుపు కోత ఏ కవి ఏ నాయకుడు ఏ పార్టీ తీర్చలేనిది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంఘటనకు కారకులైన భారత శిక్షాస్మృతిలో ఉన్న చట్టాలన్నీ ఉపయోగించి వాళ్ళని కఠినంగా శిక్షించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు గతంలో కారం చెడు కల్వకోలు సంఘటనలు కాలం మరువకముందే మరో దుర్మార్గమైనటువంటి సంఘటనలు మన ముందుకు వస్తున్నాయన్నారు మనుషుల్లో మానవత్వం నశించి మనిషికి మనిషికి మధ్య కులం మతం అనేటువంటి గీతలు గీసుకుని జీవిస్తున్న వ్యక్తులు సృష్టిస్తున్న ఇలాంటి అలజడులు సమాజాన్ని సిగ్గుతో తలవంచుకునేలా చేస్తున్నాయని ఇది భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఉండాలి అంటే దీనిపై సిటింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో ఏ ప్రమాదం జరగకుండా రక్షణ కల్పిస్తూ వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు నష్టపరిహారాన్ని తక్షణమే అందించాలని ఫయాజ్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు జరిగే న్యాయబద్ధమైన ప్రతి ఉద్యమంలో సిపిఐ తనవంతు పాత్ర పోషిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్ .బి రవీందర్. కిరణ్ కుమార్ .మర్యాద వెంకటయ్య. ప్రేమ్ కుమార్ .మధు గౌడ్ . గోపి చారి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు గుంటి అనూష. సంఘం కృష్ణ బాల పీర్ గాలి అన్న హుస్సేన్ జి వెంకటస్వామి జి శివ పుట్ట కురుమయ్య సింగోటి విజయ్ బి శివ శంకర్ బి కురుమయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూతుస్థాయి కార్యకర్తల నుండి జాతీయస్థాయి కార్యకర్తలకుశిక్షణ తరగతులు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 వనపర్తి జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది.. జిల్లా కార్యశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మార్చి 07 నుంచి ఏప్రిల్ 14 వరకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో మండల శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి శిక్షణ కేంద్రంలో కూడా 24 గంటల పాటు మండల స్థాయిలో హాజరు కావలసిన అతిథులతో శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని అందులో పార్టీ నిర్మాణం పార్టీ సిద్ధాంతం బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు పంచ పరివర్తన తదితర అంశాలపై ప్రతి ఒక్క కార్యకర్తకు పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని కావున ప్రతి మండల కేంద్రంలో జరిగే ప్రశిక్షణ శిబిరానికి పూర్తిగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ కార్యకర్తల సమూహం చేతనే ఈరోజు వనపర్తి మున్సిపాలిటీలో 33 వార్డులో పోటీ చేయడం జరిగిందని కానీ అధికార కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో డబ్బులు మద్యం పంపిణీతో భారతీయ జనతా పార్టీ ఎన్నికలలో ఓడిపోయిందని అయినా అంతిమ నైతిక విజయం బిజెపి దేనని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఓ.శ్రీనివాసరెడ్డి సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు గిరిమోని శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఆర్.లోకనాథ్ రెడ్డి సబిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు జిల్లా మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేందుకు ప్రభుత్వ అధికారుల పాత్ర అత్యంత కీలకం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్కర్నూల్ ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**

జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరాలంటే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరం డైరీని కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...టీజీవో డైరీలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఎంతో అవసరమైన సమాచారం పొందుపరచడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. అధికారులు, ఉద్యోగులందరూ అహర్నిశలు శక్తి వంచన లేకుండా జిల్లా అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరేలా ప్రతి ప్రభుత్వ అధికారి, ఉద్యోగి ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పని చేయాల్సిన అవసరం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి నాగర్ కర్నూల్ జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు పి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి పి. సంజీవ, అసోసియేట్ అధ్యక్షులు, ఎండి ఖాజమైనుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు ట్రెజరర్ కే రాజు, జాయింట్ సెక్రటరీలు లలిత, అశోక్ మరియు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ గౌడ్, సెంట్రల్ సెక్రెటరీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురంకారులను కఠినంగా శిక్షించాలి

## సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామం జాతరలో జరిగిన దురంకార దాడుల వల్ల మరణించిన చిన్నారి మృతికి కారణంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో అగ్రకుల పెత్తందారుల కుల దురహంకారుల దాడుల వల్ల మరణించిన చిన్నారి మృతికి కారణమైన వారినందరినీ అరెస్ట్ చేయాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిపిఎం పార్టీ చిన్నంబావి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో అగ్ర కుల పెత్తందారుల దాడిలో మరణించిన కుటుంబనికి న్యాయం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న పోలీసు శాఖ అగ్ర కుల పెత్తందారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దాడి చేసిన వ్యక్తులు అధికార పార్టీ కి చెందిన వారు కావడంతో వారిని రక్షించేందుకు పోలీసు శాఖ అన్ని రకాల ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. కుల దురహంకారుల దాడులు ఎన్నటికీ క్షమించరాదని బాధితులకు అండగా అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అన్నారు. ఘటనకు కారకులైన వారిని తక్షణమే అరెస్టు చేసి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వెంకటస్వామి, ఎస్ రాములు, ఎం వెంకటస్వామి, శివ, పి రాములు, జి రాముడు, చిన్న బాలస్వామి, పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని పల్లెల్లో బెల్ట్ చిచ్చు అదనపు ధరలతో సామాన్యుడి పై మద్యం దందా

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

పచ్చని పల్లెల్లో 'బెల్ట్' చిచ్చు.. వైన్ షాప్ నిర్వాహకుల నయా దందా రోజంతా కూలికి పోయి అలిసిపోయి సాయంత్రం పూట సామాన్యుడు ఒక క్వార్టర్ తాగుదామంటే కోటర్ కి 30 రూపాయలు అదనపు చార్జీ భరించాల్సి వస్తుంది బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ ఈ దందా పైన ఎక్సైజ్ శాఖ విజిలెన్స్ శాఖ జిల్లా ఉన్నత స్థాయి అధికారి ఎస్పీ. కలెక్టర్ ఈ యొక్క అక్రమ దందా కి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నాము అడ్డుకట్ట వేయని యడల రాష్ట్ర ఆబ్కారి అధికారికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది 'పచ్చని పల్లెలే.. ప్రగతికి పట్టుగొమ్మలు' అనే నానుడి ఏళ్లుగా ప్రచారంలో ఉంది.పచ్చని పల్లెలే.. ప్రగతికి పట్టుగొమ్మలు' అనే నానుడి ఏళ్లుగా ప్రచారంలో ఉంది. కానీ, ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని గ్రామాల్లో పచ్చని పల్లెల్లో బెల్ట్ చిచ్చు ఆందోళనకు గురి చేస్తోంది. ఎక్సైజ్ శాఖ ఆదేశాల ప్రకారం వైన్ షాపుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలి. అలాంటిది ప్రభుత్వ ఆదేశాలను బేఖాతారు చేస్తూ వైన్ షాప్ నిర్వాహకులు సరికొత్త బెల్ట్ దందాకు తెర లేపారు. ప్రభుత్వం సైతం పల్లెల్లో ఉన్న బెల్ట్ షాపులను నియంత్రించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.మండల కేంద్రంలో మూడు వైన్ షాపులు మద్యం. విక్రయిస్తున్నాయి. ఆయా షాపుల నుంచి నిత్యం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు యథేచ్ఛగా మద్యం సరఫరా అవుతోంది. మండల వ్యాప్తంగా సుమారు 300 వరకు బెల్ట్ షాపుల నిర్వాహణ300 వరకు బెల్ట్ షాపుల నిర్వాహణ కొనసాగుతోంది. ఒక్క మండల కేంద్రంలోనే 300కి పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే దందా ఏలా నడుస్తుందో ఊహించుకోవచ్చు. ఈ తతంగం అంతా బహిరంగంగానే నడుస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం.

**రిటైల్ షాపుల పేరుతో హోల్సేల్ దందా..**

మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకులు మందుబాబులకు నిబంధనల మేరకు మద్యం విక్రయాలు చేయాలి. ఎక్సైజ్ శాఖ చట్టం ప్రకారం వ్యక్తులకు బీర్లు, ఫుల్ బాటిళ్లు పరిమితికి లోబడి మాత్రమే విక్రయించాలి. ఇక్కడ మాత్రం అలాంటి సూచనలు మచ్చుకు కూడా కనిపించవు. ఆటోలు, బైక్లపై వచ్చే బెల్ట్ షాప్ నిర్వాహకులకు పదుల సంఖ్యలో బీర్లు, బ్రాందీ, విస్కీ బాటిళ్లను కాటన్లకు కాటన్లు సరఫరా చేయడం పరిపాటిగా మారింది. పల్లెల్లో రోజువారి కూలీ చేసుకున్న వారిపైన ఈ భారం పడుతుంది ఇంత జరుగుతున్నా.. ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లుగా మామూలుగానే వదిలేస్తుండడంతో పలు అనుమానులు వ్యక్తం అవుతున్నాయి. సీక్రెట్గా సిండికేట్.. మండల కేంద్రంలోని వైన్ షాపుల రూటే సపరేటు అన్న చందంగా తయారైంది. పేరుకు మాత్రం రిటైల్గా ఎంఆర్పీకే మద్యం విక్రయాలు జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. కానీ, అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఇటీవల మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్గా మారారు. మండలంలో ఉన్న గ్రామాలను షాపునకు ఏడు గ్రామాల చొప్పున లక్కీ డ్రా రూపంలో పంచుకోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రైవేట్ వ్యక్తులను ఏర్పరుచుకుని గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులపై ఆజమాయిషీ చెలాయించడం కొస మెరుపు. ఇంత తతంగం జరుగుతున్నా.. వైన్ షాపులపై, బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సంబంధిత అధికారుల చిత్తశుద్ధిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడుంబాపై ఉక్కుపాదం మోపుతున్న సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై వల్లమాలిన ప్రేమ చూపించడండంతో ప్రజలు అంతా మామూలుగాజరిగే తతంగమేనని



గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ తీస్తారో.. లేదో వేచి చూడాల్సిందే.

**బెల్ట్ షాపులను నిరోధించాలి**

బెల్ట్ షాపులను విచ్చలవిడిగా నడపడం వల్ల యువత చెడు మార్గంలో వెళ్తుంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. మైనర్లకు సైతం మద్యం విక్రయించడం వల్ల మద్యం మత్తులో బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. మండలంలోని మహిళలు మండల ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

## ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్

**వెల్గటూర్ ఫిబ్రవరి24 (నేషనలిస్ట్ వాయిస్)**

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి అని వెల్గటూర్ భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ మంత్రి నీ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం, కళ్యాణాది కార్యక్రమాల కోసం రెండు షెడ్లను నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.ఆలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావు,బందేల నరేష్ గౌడ్, సత్తయ్య గౌడ్,మెరుగు అశోక్ గౌడ్,సాయి కిరణ్ గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.



# పరీక్షల పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి

## డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

**వరంగల్/నెక్కొండ 24 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

నేటి నుండి నిర్వహించబోయే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల పర్యవేక్షణ కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఆదేశించారు. మంగళవారం నాడు ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో పరీక్షా పర్యవేక్షణాధికారుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నేటి నుండి నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలియజేసారు. పరీక్షా పర్యవేక్షకులు అనగా డీఈసీ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షా నిర్వహణను కూలంకశంగా పరిశీలించాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ తదితర అక్రమ పద్ధతులను నిరోధించడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అన్నారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది మరియు బందోబస్తుకు సైతం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదులలో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలియజేసారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 9240205555 అనే నెంబరును సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల మానసిక సమస్యల పరిష్కారం కొరకు 14416 నంబరుకు సంప్రదించాలని సూచించారు.




# ఇంటి పన్ను చెల్లించండి గ్రామ అభివృద్ధికి సహకరించండి

## - సర్పంచ్ గుగులోత్ శాంతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 24.**

బయ్యారం గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచేందుకు కొత్త పాలకవర్గం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు.ఇందులో భాగంగా సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి బకాయిలు వసూలు చేస్తున్నాన్నట్లు వారు తెలిపారు.పెండింగ్ బకాయిదారుల వివరాల జాబితాను రూపొందించేందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తెలిపారు.మార్చి నెలాఖరు వరకు వంద శాతం పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేస్తున్నట్లు బిల్ కలెక్టర్స్ కుమార్,చంద్రమౌళి,అదిశేషులు తెలిపారు. ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ గుగులోత్ శాంతి ప్రజలను కోరారు. ఇప్పటివరకు 60 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యాయని, మార్చి చివరి నాటికి వందశాతం వసూలు లక్ష్యసాధన దిశగా తమ సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నామని పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తెలిపారు.



# సమాజంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ (TWJF) 2026 డైరీ ఆవిష్కరణ పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరియు ఇతర ప్రముఖులు

**కరీంనగర్, 24 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**



సమాజ అభివృద్ధిలో మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జర్నలిస్టులు ఒక బలమైన వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మెరుగైన సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, ఆ దిశగా తాను కూడా ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరియు పౌర సంబంధాల శాఖ (×&ూ=) అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ గారికి డైరీలను అందజేశారు.సమస్యల పరిష్కారమే ధ్యేయం:టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడటంలో రాజీ పడబోమని ఆయన పేర్కొన్నారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పి.ఎస్. రవీంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ మరియు ఇతర జర్నలిస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకట్రాంపురంలో కామ్రేడ్ యాస వెంకటనారాయణ సంతాపసభ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 24.**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కురవి,డోర్నకల్ పార్టీ సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి సీనియర్ నాయకులు కామ్రేడ్ యాస వెంకటనారాయణ సంతాప సభ మంగళవారం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్ లో పార్టీ మండల కమిటీ సభ్యులు రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు.కామ్రేడ్ వెంకటనారాయణకు విప్లవ జోహార్ అర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటనారాయణ 1978లో సిపిఐ ఎంఎల్ విప్లవ పార్టీలో ప్రవేశించి,డోర్నకల్ మండలం బంజర గ్రామంలో రైతుగా జీవిస్తూ నాటినుండి తుది శ్వాసవరకు తన 85సంవత్సరాల వయసులో కూడా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాజకీయాలను ముందుకు తీసుకుపోయారు.నిజాయితీగా నిస్వార్ధంగా తమ సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాల్లో క్రియాశీలక పాత్రని పోషించాడని అన్నారు. కామ్రేడ్ యాసవెంకటనారాయణ ఏ లక్ష్యసాధన కోసం తన జీవితాంతం పోరాడారో ఆ లక్ష్యసాధన కోసం పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క, వల్లాల బిక్షం,ఇస్లావత్ భీమ్లా,బచ్చలి రత్న, రావుల వెంకటమ్మ,బంక సంతోష్,ఆలేటి రాము,సువార్త నరసమ్మ,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కొరకే గ్రామ సభ

## - సర్పంచ్ గుగులోత్ శాంతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 24**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ అధ్యక్షతన గ్రామసభ మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తుల నుండి బయ్యారం పెద్ద చెరువు సాగునీరు సంబంధించిన కాలువల మరమ్మతులు చేపట్టాలని, ఈ వేసవికాలంలో పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్యలు లేకుండా మిషన్ భగీరథ నుండి సురక్షితమైన మంచినీటి సరఫరా చెయ్యాలని గ్రామస్తులు గ్రామసభలో ప్రస్తావించారు.విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను పంచాయతీ సర్పంచ్ దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు.దీనికి విద్యుత్ శాఖ సిబ్బంది సురేష్ విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పలు కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు పునర్నిర్మించాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఏదైనా గ్రామంలో సమస్య వస్తే తమ దృష్టికి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ,వార్డు సభ్యులు జానీ,పెద్దినేని శంత,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా నివారించడం లో అంగన్వాడీ టీచర్స్ పాత్ర చాలా కీలకం

**- జిల్లా సంక్షేమ అధికారి - శ్రీమతి. విజేత - సీడీపీఓ వీర భద్రమ్మ,**

**- ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్**

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిషు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమం ను జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముక్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు, ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహల్లో అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షించకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు .సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముక్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడకుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు

ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్ (ఐ టి పీ ఎ) పోక్సో యాక్ట్ (పీ ఓ సి ఏస్ ఓ) చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ (పీ సి ఎమ్ ఎ) జూవెనల్ జస్టిస్ యాక్ట్ (జె జె ఎ) లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్సగా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదానికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు.... ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మితాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.





# పసి గుడ్డును తొక్కి చంప్పిన రాక్షసులను ఉరితీయాలి

**టి ఎస్,ఆర్ ,పి, ఎస్ ,రాష్ట్ర అధ్యక్షులు మేడి,పాపన్న మాదిగ**

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపైన దాడి చేసి పసి పాప మృతికి కారణమైన రాక్షస నిందుతులను తక్షణమే ఉరి తీయాలని టీఎస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మేడి పాపన్న మాదిగ,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మె ర గ్రామంలో మూడు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ తో పాటుగా రెడ్డి అగ్రకుల అహంకారులు రజకులను దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా దాడి చేసి సభ్య సమాజం తల దించుకునేలా రెండు నెలల పసి పాపను నిర్దాక్షణంగా తన్ని చంపినారు ఇంతటి దారుణా హత్య చేసిన నిందుతులను పోలీసులు అరెస్ట్ చేయక పోవడం సిగ్గుచేటన్నారు మూడు నెలల క్రితం కోదాడలో కర్ల రాజేష్ అనే మాదిగ యువకుడిని విచారణ పేరుతో లాకాఫ్ డెత్ హత్య చేసిన రెడ్డి కులానికి చెందిన ఎస్ ఐ ని ఇప్పటివరకు సస్పెండ్ చేయలేదు పైగా అక్కడి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వారి సామజిక వర్గానికి చెందిన ఎస్ ఐ ని కాపాడడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు మరి నేను కిందినుండి వచ్చాను నాకు అన్ని తెలుసు అని చెప్పే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ విషయాలు మాత్రం తెలియడం లేదు దళితులు, బలహీన వర్గాల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయని ఈ రాష్టంలో ఎస్సి. ఎస్టి బి సి మైనారిటీ వర్గాలకు రక్షణ లేకుండా పోయింది ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి నిందితులపైన కేసులు నమోదు చేయించి కఠినంగా శిక్షించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# పేదల గుడిసెల కూల్చివేత కు కాంగ్రెస్ ,బి అర్ ఎస్, కమ్యూనిస్టు పార్టీలు కుమ్మక్కై పేద ప్రజలను నమ్మించి మోసం చేసిన ఈ సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నా.. బీజేపీ నాయకులు నున్నా రవికుమార్

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

ఖమ్మం కలెక్టరేట్కు కూతవేటు దూరంలో వెలుగుమట్ల పరిధిలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూముల్లో పేద ప్రజలు పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 1000 కుటుంబాలను పట్టాలి ఇప్పిస్తామని చెప్పి అనేక మంది అమాయక ప్రజల దగ్గర లక్షలాది రూపాయలు గత పాలకులు బి అర్ ఎస్ నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేద ప్రజలను దోచుకొని మోసం చేశారు. ఈరోజు వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, కనీసం సామాన్లు తీసుకునే అవకాశం కూడా కల్పించకుండా వారికి సమయం కూడా ఇవ్వకుండా అతిక్రూరంగా ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని బీజేపీ నాయకులు నున్నా రవికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అమాయక ప్రజలను మోసం చేసి మేము అధికారులకు వస్తే ఇళ్ల పట్టాలిస్తామని చెప్పి మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఇప్పుడు అమాయక ప్రజలను కరెంటు నీళ్లు బంద్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారనిపదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని మండిపడ్డారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా ముగ్గురు మంత్రుల ఆదేశాలతో రంగంలోకి దిగి పోలీస్ బలగాలను మోహరించి గుడిసెలు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. ఈ భూములపై ఎప్పటినుంచో కబ్జా చేయాలని ఇప్పుడు జిల్లాలో ముగ్గురు మంత్రులు గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు కేటీఆర్ లు కుమ్మక్కై ఎప్పటి నుంచో వాటిని ఆక్రమించుకునేందుకు ప్రణాళిక తో పావులు కదుపుతూ ఈరోజు తెల్లవారుజామునే వేలాదిమంది పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులురాహుల్ గాంధీకి వేల కోట్ల రూపాయలు ఇవ్వటానికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి పేదలకు ఇల్లు ఇవ్వటానికి చేతులు రావడం లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు చూస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రాన్ని రాహుల్ గాంధీకి దోచిపెడుతున్నరు అని అన్నారు.భారతీయ జనతా పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పక తప్పదని స్పష్టం చేశారు.వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# మంత్రి జూపల్లి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు!!

**42,000 మంజూరు చేయించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ!!**

**బినేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన మెరుగైన వైద్యం కోసం చికిత్స చేయించుకున్న బాధితులకు అండగా లిమంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయానిది నుంచి బోయ బాలీశ్వరయ్య - 12,000/-బరికెల స్వామి - 21,000/-ఎండిషామా భర్త ఖాదర్ పాషా 9000/-లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మంజూరు చేయించడం జరిగింది. లినేడు గ్రామ సర్పంచ్ బండారు రాముడు ఉప సర్పంచ్ తడకల రంగమ్మ వెంకటయ్య , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ 6 వ వార్డ్ మెంబెర్ పోచమోని ఆంజనేయులు, 3 వ వార్డ్ మెంబెర్ దండుగల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాజయ్య,మాజీ ఎంపీటీసి పూరు శేఖర్, వైనమోని వెంకటేష్,చింతల దయాకర్, రంగపురం తిరుపతయ్య,భాస్కర్ గౌడ్, రమేష్ గౌడ్,తంగేడి స్వాములు,మదుగని కురుమయ్య,బండారు రాముడు,బత్తుల బాల చందర్,బత్తుల జైపాల్, వడ్డే దేవన్న తదితరులు పాల్గొన్నారు.



# రావూరి దంపతుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం

**ఖమ్మం, బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

కాంగ్రెస్ జిల్లా నాయకులు రావూరి సైదాబాబు, 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఇటివల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఖమ్మం నగరంలో టీటీడీ దేవస్థానం నిర్మాణం కొరకు 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని 15 వ డివిజన్ కార్పొరేషన్ పరిధిలో గల భూమి ని కేటాయించినందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఈ దేవాలయ నిర్మాణం కొరకు పట్టుబట్టి సాధించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, వేపకుంట్ల సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు గ్రామస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డివిజన్ కు టిటిడి కి చెందిన దేవాలయం నిర్మాణం కోసం త్యాగం చేయడం మా అదృష్టం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రావూరి కరుణ సైదాబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు, పగడాల మల్లేష్, జొన్నలగడ్డ వెంకన్న, ఎర్రబోయిన గోవిందు, ముర్రి మేకల కోటయ్య, గుండె ఆదినారాయణ, గౌని గోవర్ధన్, బర్ల కోటేష్, పత్తిపాటి వీరయ్య, సామినేని రాంబాబు, వెనిగండ్ల సత్యనారాయణ, వెనిగండ్ల నాగేశ్వరరావు, సామినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.





# ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మంగళవారం రోజున**

**జమ్మికుంట: ఫిబ్రవరి 24, నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పురి రాము. మాట్లాడుతూ ఇల్లంతకుంటలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 350 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.





# 'సింగిల్ విండో' కార్యాలయం సందర్శించిన మున్సిపల్ చైర్మన్ పెబ్బేరు మున్సిపాలిటీ

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మరియు వేగంగా సేవలు అందించే లక్ష్యంతో సింగిల్ విండో కేంద్రాన్ని పాత భవనం నుండి త్వరలోనే నూతన భవనంలోకి మార్చాలని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, షకీలు, భాను ప్రకాష్ రెడ్డి మంగళవారం సింగల్ విండో కార్యాలయం సందర్శించి సీఈఓ వెంకటయ్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు."






# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24**





ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని,రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు,విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని,ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం,వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు,పోలీస్ బందోబస్తు, ప్రశ్న,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా,ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ,లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై.జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు.ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ,ద్వితీయ సంవత్సరాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు,పారిశుద్ధ్యం,సరైన వెలుతురు,గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రశ్నాపత్రాలు,జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ద్వారా గ్రామీణ,దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మున్సిపల్,పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని,అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు,ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం వెలుగుమట్ల పేదల గుడిసెల కూల్చివేత కాంగ్రెస్ ప్రభుత్వ అధికార మదం

ఖమ్మం వెలుగుమట్ల పేద ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నా.. ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**



ఖమ్మం వెలుగుమట్ల పరిధిలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూముల్లో పేద ప్రజలు పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 1000 కుటుంబాలను పట్టాలి ఇప్పిస్తామని చెప్పి అనేక మంది అమాయక ప్రజల దగ్గర లక్షలాది రూపాయలు గత ప్రభుత్వ పాలకులు, ప్రస్తుత ప్రభుత్వ నాయకులు పేద ప్రజలను దోచుకొని మోసం చేశారు. ఈరోజు వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, కనీసం సామాన్లు తీసుకునే అవకాశం కూడా కల్పించకుండా వారికి సమయం కూడా ఇవ్వకుండా అతిక్రూరంగా ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు.వెంకటనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అమాయక ప్రజలను మోసం చేసి మేము అధికారులకు వస్తే ఇళ్ల పట్టాలిస్తామని చెప్పి మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఇప్పుడు అమాయక ప్రజలను కరెంటు నీళ్లు బంద్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారనిపదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా ముగ్గురు మంత్రుల ఆదేశాలతో రంగంలోకి దిగి పోలీస్ బలగాలను మోహరించి గుడిసెలు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.ఈ భూములపై ఎప్పటినుంచో కబ్జా చేయాలని ఇప్పుడు జిల్లాలో అధికార పార్టీ నాయకులు ఎప్పటి నుంచో వాటిని ఆక్రమించుకునేందుకు ప్రణాళిక తో పావులు కదుపుతూ మంగళవారం తెల్లవారుజామునే వేలాదిమంది పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి వేల కోట్ల రూపాయలు ఇవ్వటానికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి పేదలకు ఇల్లు ఇవ్వటానికి చేతులు రావడం లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు చూస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రాన్ని రాహుల్ గాంధీకి దోచిపెడుతున్నరు అని అన్నారు.భారతీయ జనతా పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పట్టణాభివృద్ధి మరిన్ని నిధులివ్వాలని కోరిన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

**నేషనలిస్ట్ వాయిస్ కోరుట్ల, ఫిబ్రవరి 24:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పట్టణాభివృద్ధి మరిన్ని నిధులు విడుదల చేయాలని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరారు. కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ కుటుంబ సమేతం గా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,జువ్వాడి శేఖర్ రావులు తమపై అపార నమ్మకంతో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలను అప్పగించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తామని, పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అంకిత భావంతో అనునిత్యం కృషి చేస్తామన్నారు. కోరుట్ల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, నూతనంగా ఎన్నికైన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సంతాన సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా డా. లక్ష్మీ మేడం సేవలు మహిళల జీవితాల్లో కొత్త వెలుగు

- పిసిఒడి, హార్మోన్ అసమతుల్యత, గర్భధారణ ఆలస్యం సమస్యలకు సమగ్ర వైద్య సేవలు
- మరకతల శివలింగం దర్శించి ప్రత్యేక పూజలు వైద్య సేవలకు ఆధ్యాత్మిక బలం
- చెందిప్ప సర్పంచ్ మల్లికార్జున్ సూచన విజ్‌లన్(జఅంశ్రీశీఅ) హాస్పిటల్‌లో నిబద్ధతతో చికిత్స
- జహీరాబాద్, పటాన్చెరువు, చేవెళ్ల, గండిపేట ప్రాంతాల నుంచి భారీగా రోగుల రాక

**శంకర్ పల్లి ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్**



మహిళల్లో పెరుగుతున్న పిసిఒడి (గ్రజూణ), హార్మోన్ల అసమతుల్యత, అనియమిత మాసికధర్మం, గర్భధారణలో ఆలస్యం వంటి సమస్యలు అనేక కుటుంబాల్లో ఆందోళనకు కారణమవుతున్నాయి. సంవత్సరాలుగా పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులు సరైన మార్గదర్శకత్వం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సంతాన సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని గెలుచుకుంటున్న డా. లక్ష్మీ మేడం పేరు ప్రస్తుతం మహిళలలో ఆశాకిరణంగా మారింది. ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా చికిత్స అందించడం ఆమె ప్రత్యేకతగా నిలుస్తోంది. మూడు నెలల వ్యవధిలోనే ఆరోగ్య పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోందని పలువురు రోగులు చెబుతున్నారు. మందులతో పాటు జీవనశైలి మార్పులు, ఆహార నియమాలు, ఒత్తిడి నియంత్రణపై కూడా ప్రత్యేక సూచనలు ఇస్తుండటం వల్లే మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయి.ఈ నేపథ్యంలో డా. లక్ష్మీ మేడం బృందం మరకతల శివలింగాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మహిళల సంతాన సాఫల్యానికి దేవుడి ఆశీస్సులు అవసరమనే భావనతో ఈ దర్శనం చేపట్టారు. గుడి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య సేవలు మరింత విస్తరించాలని, సంతాన సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు ఆశీర్వాదం లభించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.అనంతరం చెందిప్ప సర్పంచ్ మల్లికార్జున్‌ను కలిసి మహిళల ఆరోగ్య సమస్యలపై విస్తృత చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ పిల్లలు ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమని, అలాంటి విషయంలో నిరాశ చెందకుండా సరైన వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. సంతాన సమస్యలతో బాధపడుతున్న వారు తప్పకుండా విజ్‌లన్(జఅంశ్రీశీఅ) హాస్పిటల్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌ను సంప్రదించాలని స్పష్టంగా తెలిపారు. అక్కడ సమగ్ర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనేక కుటుంబాలు ఇప్పటికే మంచి ఫలితాలు పొందాయని ఆయన వివరించారు.ప్రస్తుతం జహీరాబాద్, పటాన్చెరువు, చేవెళ్ల, గండిపేట తదితర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి కన్సల్ట్ అవుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారు కూడా చికిత్సపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సమాచారం. ప్రతి రోగికి గోప్యతను కాపాడుతూ, పూర్తి శ్రద్ధతో చికిత్స అందించడం ఈ ఆసుపత్రి ప్రత్యేకతగా నిలుస్తోంది. పిసిఒడి సమస్యలతో పాటు ఇతర గైనకాలజీ సమస్యలకు కూడా ప్రత్యేక విభాగం పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మీ మేడం అసిస్టెంట్ నల్లిని మేడంకు మరకతల శివలింగం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా మరకతల శివలింగం ఫోటో అందజేసి ఘన సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గుడి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు. నల్లిని మేడం మాట్లాడుతూ తమపై చూపుతున్న విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మహిళల ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళల జీవితాల్లో ఆనందం నింపడమే తమ లక్ష్యమని చెప్పారు. విజ్‌లన్ (జఅంశ్రీశీఅ)హాస్పిటల్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్ వైట్ లోటస్ గాయత్రీ ఎంక్లేవ్, రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, గండిపేట, కోకాపేట్ రోడ్, హైదరాబాద్ 500075లో కొనసాగుతోంది. సంతాన సమస్యలతో బాధపడుతున్న వారు సమయానికి సరైన వైద్య సలహా తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వైద్యులు సూచిస్తున్నారు. మహిళల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా నిపుణుల మార్గదర్శకత్వంలో ముందడుగు వేస్తే కుటుంబాల్లో సంతోషం నెలకొంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంప్రదించాల్సిన నంబర్స్ 9154116008 / 9963606007

# బుల్కాపూర్ 5 వార్డ్ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా కౌన్సిలర్ బానూరి కృష్ణ

**నేషనలిస్ట్ వాయిస్ శంకర్ పల్లి; ఫిబ్రవరి 24.**



శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ కౌన్సిలర్ బానూరి కృష్ణ మాట్లాడుతు న వార్డ్ ప్రజలు నాపై నమ్మకంతో భారీ మెజారిటీ తో గెలిపించి మరింత బాధ్యత పెంచారాని తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారు నాపై ఉంచిన నమ్మకన్ని వంద శాతం నిలబెట్టడానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే మా బుల్కాపూర్ కు చెందిన బీజేపీ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగిందని అన్నారు, నేను ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండి బుల్కాపూర్ వార్డ్ లో మౌలిక సదుపాయల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దడానికి తన శక్తి వంచన లేకుండా పాటుపడుతనని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లు పూర్తిచేయాలి ఖమ్మం 36 డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్..!

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**



ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు కోసం వయోవృద్ధులు, దివ్యాంగులు ఒంటరి మహిళలు ఎదురుచూస్తున్నారని 25 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, గతరెండేళ్లలో 2 లక్షల పింఛన్లు రద్దు చేయబడ్డాయని. దరఖాస్తుదారులు ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని.కొత్త పింఛన్లు ఇవ్వకుండా పాత పింఛన్లను పెంచకుండా. 2023-24 లెక్కల ప్రకారం 44,49,767 పింఛను దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని. 2024, 2025లో రెండు దఫాలుగా కొత్తగా 24.88 లక్షల దరఖాస్తులు స్వీకరించారని. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు హామీల లో దివ్యాంగుల ఆసరా పింఛన్లను రూ.6,116కు, మిగతా పింఛన్లను రూ.4,116కు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నారని,. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఆసరా పింఛన్లు ఇవ్వాలి పాత పెన్షన్లను పెంచాలని , ఖమ్మం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, .

# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24**



ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు.పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు ఉన్నారు.

# చట్టపరమైన చర్యలకు మాకేం సంబంధం

మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలా..?

తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లుతారా..?

బాధిత ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే ... కాంగ్రెస్ పై నిందలా..?


ప్రత్యక్ష వీడియోలు ఉన్నా సీపీఐ నేతలకు కనిపించట్లేదా?

చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ కే చెల్లింది..

మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24 ఏదులాపురం:**

అవుట్ సోర్సింగ్ హౌసింగ్ ఉద్యోగినిపై అమర్యాదగా... అనుచితంగా వ్యవహరిస్తూ... దుర్భాషలాడిన ఏదులాపురం మాజీ సర్పంచ్, సీపీఐ ఖమ్మం రూరల్ మండల నాయకులు చెరుకుపల్లి భాస్కర్ పై చట్టపరమైన చర్యలకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లటం ఆ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని 29వ వార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ ఉద్యోగ విధుల్లో భాగంగా సిబ్బందితోపాటు కలిసి వచ్చిన మహిళా ఉద్యోగినిని... వందలాదిమంది చూస్తుండగా చెరుకుపల్లి భాస్కర్ దుర్భాషలాడారని, ఇదే విషయమై ఆమె ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలతో సహా సోషల్ మీడియాలో తిరుగుతున్నా... స్థానిక సీపీఐ నాయకులు 'మసిపూసి మారేడు కాయ చేయాలని' చూస్తుండటాన్ని తప్పుబట్టారు. జరిగిన ఘటనకు చింతించకుండా అధికార పార్టీ స్థానిక నాయకులపై అవాకులు చెవాకులు పేలుతుండటాన్ని ఖండించారు. మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే... వత్తాసు పలకాలనే రీతిలో సీపీఐ నాయకులు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం



చిమ్మడం సీపీఐ ఏదులాపురం నాయకుల కే చెల్లిందన్నారు. సీపీఐపై రాజకీయ కక్షలు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. జరిగిన ఘటనను వక్రీకరించే రీతిలో ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి ఉంది తప్ప... సోషల్ మీడియాలో వచ్చిన ఆ ఘటన వీడియోలు జనం చూశారు...దానిని సరిదిద్దు కోవాలనే ఇంగితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఏదులాపురం సీపీఐ నాయకులు గుడ్డ కాల్చి మీదేసే ధోరణి మానుకొని..వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ మీద ఆరోపణలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 29వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి,వెంపటి సురేష్, ప్రధ్యుమ్న చారి, నూకల రామ్మోహన్ రెడ్డి, కె. శిరిషా రంజిత్ రెడ్డి, కళ్ళెం శేషిరెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, రామిశెట్టి రమేష్, అశోక్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నూతన భవనం నిర్మాణ దశలోనే కుప్పకులుతున్న సన్ సైడ్





**(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో చింతిర్యాల గ్రామ పంచాయతి పరిధిలోని కట్టంవారిగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణంలో అశ్రద్ధ మరియు నాన్యత లోపం కారణంగా నిర్మాణ దశలోనే పడిపోతున్న సన్ సైడ్స్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా 11 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని మంజూరు చెయ్యడం జరిగింది ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతుంది. నిర్మాణంలో 9 పిల్లర్లతో నిర్మాణానికి 6పిల్లర్స్ అడుగు మందంతో మిగిలిన 3పిల్లర్లు 9అంగుళాలతో నిర్మించడం జరిగింది గ్రామస్థులు అడుగగా మ్యాప్ లో మెజార్మెంట్స్ అలానే ఉన్నాయని కొన్ని రోజులు కిరింగ్ కూడా లేకపోవడంతో పలుమార్లు గ్రామస్తులు అడిగితే కాంట్రాక్టర్ నుండి సమాధానం మీరు అడగాడానికి అర్హత ఏమిటి సర్పంచా, ఏదైనా అధికారం ఉన్నదా అని మాటలతో అధికారులు మా వాళ్లు అధికారం మాది అనే సమాధానం ఇస్తున్నారు ప్రస్తుతం బిల్డింగ్ చుట్టూ సన్ సైడ్ రాడ్లు తక్కువ నాన్యాతతో ఉండి రేపోమాపో పడిపోయేలా ఉన్న దుస్థితి ఒకవైపు సన్ సైడ్ కూలిన పరిస్థితిని గ్రామస్తులు అడగగా పడితే ఏమౌతుంది కావాలంటే కలెక్టర్ కి కంప్లైంట్ చేసుకోండి అని వాదిస్తున్న పరిస్థితి పట్ల గ్రామస్థులు పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డిప్యూటీ లేబర్ కమిషనర్ కరీంనగర్ వారి వద్ద జరిగే కార్మికుల కూలీ చర్చలకు హాజరుకాని యజమానులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24**

కార్మికుల పట్ల యజమానుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తుకరీంనగర్ డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలోపవర్లూమ్. కార్మికుల. ఆసాముల. వార్పిన్. వై పని కార్మికుల. పాలిస్టర్ కూలి పెంపు విషయంలో కార్మిక నాయకులు మరియు యజమానులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది జరిగిన జాయింట్ మీటింగ్లో సీఐటీయూ తరపున ము శం రమేష్. సిరిమల్లె సత్యం. కుమ్మరి కుంట కిషన్.పాల్గొన్నారు ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ము శం రమేష్ మాట్లాడుతూ. కార్మికుల ఆసాముల కూలి అగ్రిమెంట్ నుంచి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా పాలిస్టర్ సంఘం యజమానులు కూలి పెంచకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ప్రస్తుతం పాలిస్టర్ వస్త్రానికి విపరీతమైన గిరాకీ ఉండి అధిక లాభాలు అర్జిస్తున్న కార్మికుల ను శ్రమ దోపిడీ చేస్తున్నారు పాలిస్టర్ వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తున్న కార్మికులకు ఆసాములకు మార్కెట్లో పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు కూలి గిట్టుబాటు కాక కుటుంబ పోషణకు అప్పుల పాలవుతున్నారు రోజురోజుకు పని భారం పెరుగుతుంది కానీ వేతనాలు పెరగడం లేదు వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ఎక్కువ శాతం వయసు పైబడిన వారే ఉన్నారు వారు కుటుంబ పోషణ కొరకుశక్తికి మించి పనిచేయడం వలన అనారోగ్యానికి గురవుతున్నారు ఒకప్పుడు 4 పవర్లూమ్స్ నడిపితే కుటుంబ పోషణకు సరిపడే వేతనం వచ్చేది కానీ నేడు 12 పవర్లూమ్స్ నడిపించిన కూడా కుటుంబం పోషించడానికి వేతనం రావడం లేదు అయినా కూడా యజమానులు కార్మికుల శ్రమను గుర్తించకపోవడం అన్యాయం వెంటనే పవర్లూమ్ కార్మికుల వార్పిన్ వై పని ఆసాముల కూలి పెంచకుంటే నిరువధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు ఒకవేళ సమ్మెకు వెళితే దానికి బాధ్యత పూర్తిగా యజమాన్యం పై ఉంటుందని ముశం రమేష్ అన్నారు.



## అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న మున్సిపల్ చేర్మెన్ జిందం కళ చక్రపాణి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24**

శ్రీమతి జిందం కళ చక్రపాణి రెండవసారి మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిరిసిల్ల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న బిఆర్ఎస్ పార్టీ 3వ వార్డు యూత్ ప్రెసిడెంట్ వేముల హరికృష్ణ ఈ సందర్భంగా వేముల హరికృష్ణ మాట్లాడుతూ ఇంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు శ్రీమతి జిందం కళ చక్రపాణి కరోనా వంటి కష్టకాలంలో మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందుండి పనిచేస్తూ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ ప్రజలకు కొండంత అండగా నిలిచారు అంతే కాకుండా సిరిసిల్ల పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసేలా పనిచేశారు అంతేకాకుండా సిరిసిల్ల స్వచ్ఛత విషయంలో ప్రజలను ఎప్పటికీ అప్పుడు అప్రమత్తం చేస్తూ సిరిసిల్ల ను స్వచ్ఛ సిరిసిల్లగా తీర్చిదిద్ది దేశవ్యాప్తంగా అవార్డులు తీసుకువచ్చి సిరిసిల్లకు మంచి పేరు తీసుకువచ్చారు మరియు పారదర్శకమైన పరిపాలన అందిస్తూ ప్రజలను చైతన్యపరిచి పూర్తిస్థాయిలో పన్నును చెల్లించేలా ప్రతి పనిలో తనదైన ముద్ర వేసేలా పరిపాలన సాగించిన శ్రీమతి జిందం కళా చక్రపాణి మరోసారి కౌన్సిలర్ గా గెలిచి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక కావాలని శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మొక్కుకొని ఆ స్వామి వారిని హృదయంలో తలుచుకొని ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నాను ఈరోజు నా పూజలు ఫలించి శ్రీమతి జిందం కళ చక్రపాణి కౌన్సిలర్ గా గెలిచి చైర్పర్సన్ అయినందుకు ఆభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నా మొక్కులు చెల్లించుకున్నానీ అన్నారు.. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి ఈసారి కూడ మెరుగైన పరిపాలన అందించి సిరిసిల్లను అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపి ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా సిరిసిల్ల ను తీర్చిదిద్దాలని అందుకు కావలసిన శక్తిని శ్రీమతి జిందం కళ చక్రపాణి గారికి ప్రసాదించాలని శ్రీ అభయాంజనేయ స్వామి వారిని కోరుకుంటున్నాము అన్నారు.. ఈ సందర్భంగా శ్రీమతి జిందం కళా చక్రపాణి దంపతులచే శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఆడపిల్ల పెళ్లికి చేయూతనిచ్చిన మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్

**శంషాబాద్. ఫిబ్రవరి 24. నేషనలిస్ట్ వాయిస్ .**

గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మదనపల్లి గ్రామంలో జరిగే ప్రతి ఆడపిల్ల పెళ్ళికి 21 వేల రూపాయలు ఆర్థిక సహాయం మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ అందజేశారు. గ్రామానికి చెందిన రాత్లావత్ శారద. శంకర్ నాయక్ ల కూతురు సరితా వివాహం సందర్భంగా మంగళవారం 21000 నగదును అందజేశారు. పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు . తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న లక్ష రూపాయల కు తోడు తన సొంత డబ్బుల నుండి వీటిని అందజేస్తున్నట్లు మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు.



## బంగారుపథకం సాధించిన అశ్వాపురం పోలీస్ కానిస్టేబుల్ నాగస్వరూప

**(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 24,పినపాక ప్రతినిధి.**



హైదరాబాద్ లో ఈ నెల 16 నుంచి 21 వరకు జరిగిన 4 వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2026 పోటీలలో బాడ్మింటన్ మిక్స్ డ్ డబుల్స్, వుమెన్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించిన అశ్వాపురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కాటిబోయిన నాగ స్వరూప . నాగ స్వరూప ను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై రాజేష్, ఏ ఎస్సై రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది.

## ఫీజులకు సంబంధం లేకుండా హాల్ టికెట్లు ఇవ్వాలి

- హాల్ టికెట్లు ఇవ్వని కళాశాలపై చర్యలు తీసతీసుకోవాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా SFI ఉపాధ్యక్షులు మాదాస్ అఖిల్


**(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 24,పినపాక ప్రతినిధి.**



మణుగూరు: మండలంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంవత్సరాంత బోర్డు పరీక్షలు అతి సమీపంలో ఉన్న సందర్భంలో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఇదే అదునుగా భావించి ఫీజులు చెల్లిస్తేనే గాని హాల్ టికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను వారి కుటుంబీకులను మానసిక క్షోభకు గురిచేస్తున్న పరిస్థితి నేడు మణుగూరు వ్యాప్తంగా నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కాలేజీలలో యాజమాన్యాలకు కొద్ది రోజుల క్రిందటే విద్యార్థుల ఫీజుల చెల్లింపు విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యార్థులకు హాల్ టికెట్స్ మంజూరు చేయాలని, ప్రభుత్వం ఒక సర్కిల్ జారీ చేసినప్పటికీ మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం వారికి అవేవీ పట్టనట్లుగా తమకు తోచిందే చేస్తూ విద్యార్థులను అయోమయంలోకి నెట్టివేస్తున్న స్థితి నేడు మండలంలో నెలకొంది.అవసరమైతే డైరెక్టా హల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావొచ్చని ప్రకటించినప్పటికీ హాల్ టికెట్స్ పై కాలేజీ స్టాంప్ కచ్చితంగా ఉండాలి అనే నిబంధనతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు.ప్రధానంగా రెండు రోజుల్లో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షలకు విద్యార్థులు ఇప్పటివరకు ప్రిపేర్ అవ్వడం ఒక భాగమైతే నేడు మాత్రం నిజంగా ఈ పరీక్షలను మేము రాస్తామా...రాయలేమా అనే పరిస్థితిలో మణుగూరు మండల మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థులు మానసికంగా క్షోభకు గురవుతున్న పరిస్థితి, కానీ మండల/జిల్లా విద్యాధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా కనీసం ప్రైవేటు జూనియర్ కళాశాలలపై నిఘా పెట్టడం అటుంచి బాధ్యతాయుతంగా ప్రవర్తించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, రాష్టంలో ప్రజాపాలన అంటే విద్యార్థుల జీవితాలను ఇలా ఫీజుల దోపిడీలో భాగంగా ప్రైవేట్ విద్యా సంస్థలతో కుమ్మక్కయి విద్యార్థులును వారి బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేయడమేనా అని ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖధికారులు మణుగూరు మండల వ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంస్థల తీరుపై స్పందించాలని డిమాండ్ చేస్తుంది...

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అల్ ది బెస్ట్ గ్రామ సర్పంచ్ బోయిన వేణు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**



బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు.. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి. విద్యార్థుల శ్రమకు తగిన ఫలితాలు దక్కాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను మరొక సారి విద్యార్థులందరికీ ఆర్థిక శుభాకాంక్షలు అల్ ది బెస్ట్. బోయిన వేణు. రాయిగూడెం గ్రామ సర్పంచ్

# మేయర్ కార్పొరేటర్ లని సన్మానించిన మహిళా సమైక్య

**భద్రాద్రి కొత్తగూడెం (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మేయర్ మూడ్ గణేష్ డివిజన్ కార్పొరేటర్స్ మునిగడప పద్మ, పోలమూరి ధనలక్ష్మి, గడ్డం శాంతి ప్రియ, పడాల ఆకాంక్ష, మద్దాల హరిత, శ్యామల మొదలైన వారికి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సాబీర్ పాషా వీరితోపాటు మహిళల అందరి సహకారంతో నేను గెలవడం జరిగినది నేను ప్రజల మనిషిని మీకు ఏ టైంలో ఎలాంటి సమస్య వచ్చిన మీ అందరికీ అందుబాటులో ఉంటానని అలాగే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాష అడుగుజాడల్లో నడుస్తూ వీరి ఆశయాలతో మన భద్రాద్రి జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని మీ అందరికీ తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, ఆర్గనైజ్ సెక్రటరీ కర్షరత్నకుమారి ,సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి,టౌన్ ఆర్గనైజ్ సెక్రటరీ కైసర్ ప్రజానాట్య మండలి జిల్లా నాయకురాలు దార్ల లక్ష్మి, అనసూయ, మాజీ వార్డు నెంబర్ శాంతి, లత, లక్ష్మి వీరందరి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగాభద్రాద్రి కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మేయర్ మూడ్ గణేష్ కి కార్పొరేటర్స్ కి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, సాబీర్ పాషా వీరితోపాటు మహిళల అందరి సహకారంతో నేను గెలవడం జరిగినది. నేను ప్రజల మనిషిని 60 డివిజన్ల ప్రజలకు ఏ టైంలో ఎలాంటి సమస్య వచ్చిన ఎలాంటి అభివృద్ధి పనులకైనా మీ అందరికీ అందుబాటులో ఉంటానని అలాగే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాష అడుగుజాడల్లో నడుస్తూ వీరి ఆశయాల తో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని మీ అందరికీ తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, ఆర్గనైజ్ సెక్రటరీ కర్షరత్నకుమారి ,సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి ,మిడ్ డే మీల్స్ జిల్లా నాయకురాలు ఎస్ విజయలక్ష్మి, ప్రజానాట్యమండలి జిల్లా




నాయకురాలు దార్ల లక్ష్మి, అనసూయ, మాజీ వార్డు నెంబర్ శాంతి, లత, లక్ష్మి వీరందరి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మహిళలను గౌరవించడం మన సంప్రదాయం మీ అందరి సహకారంతో గెలిచిన వాడిని అంటూ ప్రతి ఒక్క మహిళను శాలువాతో సత్కరించడం జరిగినది.

## అభివృద్ధి పనుల వేగవంతానికి ఇంజనీరింగ్ విభాగాల సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో ఈరోజు లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రోడ్ & బిల్డింగ్స్ శాఖ, ×ణూ, ట్రైబల్ వెల్ఫేర్ (ట్రూ), పబ్లిక్ హెల్త్ శాఖ, తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీకి చెందిన అధికారులతో సమీక్ష చేపట్టారు.
--నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు.
-ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, పెండింగ్‌లో ఉన్న పనులు ఏవి, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి శాఖ అధికారి తమ పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిస్తూ, నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని కఠినంగా ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సమీక్ష కొనసాగిందని తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన జుజులు, ణజులు మరియు ూజులు పాల్గొన్నారు.




## పుర విధుల్లో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

### - క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలపై ఆరా

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పీబ్రవరీ 24**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల నాల్గవరోజులో భాగంగా ఐదుగురు జిల్లా అధ్యక్షులు బృందం వికారాబాద్ ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో పర్యటించి ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన, సంక్షేమం,మరియు అభివృద్ధి పై గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ, వారి సలహాలు సూచనలు స్వీకరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ,గుడివాడ,కాకినాడ జిల్లా అధ్యక్షులతో కలిసి పాల్గొన్నారు.







## అయ్యప్ప స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ ధర్మశాస్త్ర మందిర ద్వితీయ కుంబాభిషేక రజతోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సహస్ర కళాభిషేకం, మహా మహా కుంభాభిషేకం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## గ్రాండ్ గా మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానం

### వైరా ప్రజలకు సుపరిపాలన అందిస్తా.. డాక్టర్ కాపా చంద్రకళ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇటీవలే చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళ ,మురళీకృష్ణ ను ఆరో వార్డు ప్రజలు ఘనంగా శాలువతో ఈ సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన అందిస్తానని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చునని, కౌన్సిలర్లు,అధికారుల అందరి సహకారంతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానన్నారు.





## మండల స్థాయి హిందీ మరియు తెలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మరియు బాలుర పాఠశాలల నందు కోరుట్ల, కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాల హిందీ మరియు తెలుగు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్ మరియు జోస్నా లు మాట్లాడుతూ హిందీ మరియు తెలుగు ఉపాద్యాయులు తప్పనిసరి విద్యార్థులకు చదవడం,రాయడం,పదాలను గుర్తించడం, కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని,పదవ తరగతి విద్యార్థులు 100% శాతం సాధించేందుకు ప్రణాళికల రచన, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కంప్యూటర్ లిటరసి పై అవగాహన కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని,ప్రతి విద్యార్థి పై ప్రత్యేకమైన చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కొండబత్తిని శ్రీనివాస్ భానుమూర్తి, సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతిలు,సత్యనారాయణ లు పాల్గొన్నారు.




## పసికందు హత్య అత్యంత దుర్మార్గం ఇది కుల దురంకార హత్య

### హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలి

### ఆర్.సీత,రాష్ట్ర సహాయ కార్యదర్శి.ప్రగతిశీల మహిళా సంఘం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కుల దురహంకార దాడి, పసికూనను హత్య చేయడం అత్యంత దుర్మార్గం,ఇది కరడుగట్టిన కుల దుర్మార్గానికి పరాకాష్ట అని,హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని,ఇలాంటి అమానవీయమైన ఘటనలు పునరావృతం కాకుండా గట్టిచర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)తెలంగాణ రాష్ట్ర సహయ కార్యదర్శి ఆర్.సీత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత జిల్లాలోనే జరిగిన ఈ దారుణ ఘటనన సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలని, నిరసన వ్యక్తం చేయాలని సీత అన్ని వర్గాల,రంగాల ప్రముఖులు, ప్రజలు, మహిళా సంఘాలు,విద్యార్థి, యువజన సంఘాలను కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మేర మల్లన్న జాతర సందర్భంగా చాకలి కుటుంబంపై ఆధిపత్య రెడ్డి కుల దౌర్జన్య కారులు అరాచకత్వాన్ని ప్రదర్శించి, ఐదు నెలల పసికందును కాళ్లతో తన్ని,గొంతు నులిమి చంపడం అమానుషం, క్రూరత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా,మహిళల గౌరవంపై, దళిత, బీసీ,మైనారిటీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూస్తోందని అన్నారు. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ,నిందితులు ఉద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఇతర వారి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని సీత డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని,బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను,ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం,దాడి చేయడంను రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ వ్యవస్థ తీవ్రంగా పరిగణించాలని కోరారు. తల్లి కళ్లముందే ఐదు నెలల తన బిడ్డ హత్యకు గురవుతుంటే ఆ తల్లి ఎంత తల్లడిల్లిందో నని బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం అనిఅధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయని. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని,ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేయడమే అవుతుందని, మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకరమని అందుకు ప్రజలు ఇలాంటి దుర్మార్గుల పట్ల,ఘటనల పట్ల చాలా జాగ్రత్తగా ఉండి కుల



దురాంకార,దుర్మార్గపు చర్యలను ఎదుర్కోవాలని కోరారు. ఈ ఘటనపై వేగంగా న్యాయ విచారణ జరగడానికి ప్రత్యేక/ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని,బాధిత కుటుంబానికి సముచిత న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశం

**సమిష్టి సహకారంతో ఇంద్రేశంను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు: నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.**

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదు**


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్ల పాటు ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.

**15 కోట్ల నిధులు మంజూరుఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి**

ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని, అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి.ఎస్.ఆర్. నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిద్దాలని కోరారు.

**నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.**





పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యలపై అండగా ఉంటా బోర్ర రాజశేఖర్ హామీ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డ్ (పల్లిపాడు గ్రామం) లో నిన్న రాత్రి అక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం మేరకు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాధ్యక్షుడు బొర్రా. రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యకర్తలు పూలుచల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో బొర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పేదప్రజానీకానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చురుగొన్నారని అందుకే పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మాజీ జెడ్పీటీసీ బొర్రా. ఉమాదేవిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఓర్సు. రాధాకృష్ణ. బత్తుల. శేషగిరి. ఓర్సు. పరుశరాం. షేక్. సమీర్. ఓర్సు. శివ దేవళ్ల. లక్ష్మణుడు మాచర్ల. నాగరాజు. బత్తుల. శ్రీను బత్తుల. భాస్కర్ ఓర్సు. బాలరాజు. డాక్టర్. నాగేశ్వర్ రావు తమ్మారపు. వెంకటేశ్వర్లు. రాయల. రామ లక్ష్మణుడు ఓర్సు. పెద్ద వెంకన్న ఈడ. సత్యం రాయల వెంకటేశ్వర్లు షేక్. ఇమావుద్దీన్ రాయల. రామకృష్ణ షేక్. చిన్న సైదులు మాచర్ల. సత్యం. షేక్. కాశీం తదితరులు పాల్గొన్నారు










## జీపీఓలకు మొబైల్ యాప్ లు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24**



యాదాద్రి భువనగిరి జిల్లా పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కొత్త వ్యవస్థను తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకువచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా పౌరసేవల దరఖాస్తుల విచారణ కాగిత రహితం(పెపర్ లెస్)గా చేపట్టనుంది.ఆయా దరఖాస్తుల వివరాలపై రెవెన్యూ సిబ్బంది విచారణతోపాటు ఇచ్చే నివేదిక ప్రక్రియ మొత్తం ఇక ఆన్లైన్లో కొనసాగనున్నది. ఇందు కోసం గ్రామ పాలనాధికారులకు (జీపీఓ) కొత్తగా మొబైల్ యాప్లను ప్రభుత్వం అందు బాటులోకి తీసుకువచ్చింది.గత కొంత కాలంగా యాదాద్రి భువనగిరి జిల్లా (5) గ్రామాల్లో జీపీఓల ద్వారా పైలట్ దరఖాస్తులపై మొబైల్ యాప్ పనితీరును రెవెన్యూ అధికారులు పరిశీలించారు.తద్వారా ఈ యాప్ ఆచరణలో సాంకేతికం గా తలెత్తుతున్న అంశాలను అధికారులు ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ అందుకనుణంగా మార్పులు,చేర్పులు చేశారు. ప్రస్తుతం పైలట్ దశలో ఉన్న మొబైల్ యాప్లో సాంకేతిక అడ్డంకులన్నీ అధిగమించి పూర్తి స్థాయి అప్లికేషను నేటి నుండి (జీపీఓ) లకి అందుబాటులో వచ్చింది, దీనిపై (జీపీఓ) లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి,జగన్ మోహన్ ప్రసాద్, పరిపాలనాధికారి (మీసేవ) కల్లెక్టరేట్,సాయి కుమార్,ఇ - జిల్లా మేనేజర్,అన్ని మండలాల తహసిల్దార్లు,రెవిన్యూ ఇన్స్పెక్టర్,జీపీఓలు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యోదయ హైస్కూల్ విద్యార్థులకు మెడల్,ప్రతిభా పురస్కారాలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(ఫిబ్రవరి24)**

అపెక్స్ ఐఐటి ఫౌండేషన్ హైదరాబాద్ భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన పోటీ పరీక్షలలో పట్టణానికి చెందిన శ్రీ సూర్యోదయ హైస్కూల్ విద్యార్థులు 9వ తరగతి చదువుతున్న కొమర జాహ్నవి పవిత్ర జోనల్ రెండవ స్థానం,6వ తరగతికి చదువుతున్న బోడకుంట హిమనేష్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన సందర్భంగా ఫౌండేషన్ వారు మెడల్,ప్రతిభా పురస్కారాన్ని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి ఇలాగే ముందు ముందు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసిన గునుకుల కొండాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం

**- గామాభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ వినతి**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ని మంగళవారం రోజున నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ , పాలక వర్గం సభ్యులు కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిధులు కావాలని వినతి పత్రంసమర్పించారు. .గ్రామపంచాయతీ భవనం ,,సిసి రోడ్లు, రజక కమ్యూనిటీహాల్, జిమ్ సెంటర్ ,క్రీడా ప్రాంగణం తదితర అంశములపై ఎమ్మెల్యే తో చర్చించారు. ఎమ్మెల్యే తప్పకుండా గ్రామ అభివృద్ధికి తగిన సహకారం అందిస్తానని ఈ మేరకు హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ అభివృద్ధి కోసం తగిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజల పక్షాన పాలకవర్గ సభ్యుల పక్షాన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.



## స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**



ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు 28--2- 2026 తేదీ నుండి5-3-2026 వరకు జరగనున్న సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మైలవరం ఏ సి పి ప్రసాదరావు మంగళవారం పరిశీలించి తగు సూచనలు ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి అనిల్, నెమలి గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, వనమా చిన్న అనంతరామయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలవాయి యోనాథన్ కి నివాళులు అర్పించిన భూక్యా సురేష్ నాయక్ మరియు కొట్టం శిరీష రెడ్డి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**

మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిసా కాలనీ కి చెందిన పాలవాయి రాములు లాలమ్మ ల పెద్దకుమారుడు అయినా పాలవాయి యోనాథన్(35) మంగళవారం ఉదయం గుండెపోటు తో తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రెడ్డి వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం శిరీష రెడ్డి తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అప్పలనేని తారక రామారావు,కొట్టం రంజిత్ రెడ్డి,గణపారపు మధు, సతీష్ రెడ్డి, రాజశేఖర్,ప్రసాద్,ఇమ్మాన్యేలు,మోషే, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## గూడెపు యల్లయ్య భౌతికాయనికి ఎర్రజెండా కప్పి నివాలర్పించిన - సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం ఫిబ్రవరి 24**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో సీపీఎం సినీయర్ నాయకులు గూడెపు యల్లయ్య అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది యల్లయ్య భౌతికాయని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ తో కలిసి సందర్శించి భౌతికనిపై ఎర్రజెండా కప్పి నివాలర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సీపీఎం పార్టీలో ఒక నిఖార్సయిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ కడదాకా కమ్యూనిస్టు జెండా విడవకుండా ఉన్నటువంటి నాయకుడు గూడెపు యల్లయ్య అని కొనియాడారు,కుటుంబంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం గొప్ప విషయం అన్ని అన్నారు అలాంటి నాయకుడు మా నుండి భౌతికంగా దూరమైన అతని ఆశయాల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, సీపీఎం మండల కమిటీ సభ్యులు శీలం శ్రీను,మాధను థామస్,వల్లంబట్ల శ్రీనివాసరావు, విజయ్, చుక్క యాదగిరి,చుక్క అంజయ్య,తదితరులు పాల్గొన్నారు



# సీఎం కప్ స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ లో భద్రాద్రి జిల్లా విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

భద్రాచలం పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి. సీఎం కప్ స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణిలను జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొత్తం 54 పతకాలు సాధించగా, అందులో 15 బంగారు పతకాలు, 19, రజత పతకాలు, 20 కాంస్య పతకాలు వచ్చినట్లు తెలిపారు. ఇదేవిధంగా క్రీడాకారులు ఇంకా ఎన్నో పతకాలను తీసుకువచ్చి మన జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, జిల్లా కలెక్టర్ కి మరియు స్పోర్ట్స్ ఆఫీస్ పరంధామ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, కోచ్ కావేటి రమేష్, సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు, మరియు జిల్లా క్రీడాకారిణులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కొత్వాల విమలాదేవిని సన్మానించిన మెప్మా సిబ్బంది

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

## 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**భద్రాద్రి కొత్తగూడెం(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

పాల్వంచ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనీ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లోని పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా ఎన్నికైన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలాదేవి ని మంగళవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో శాలువా, బొకే, స్వీట్లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు, తద్వారా ఆర్థిక స్వలంబన లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఏడీఎంసి చంద్రశేఖర్ బాబు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శాంత కుమారి, నాగమణి, సరితా, అమ్మ దీవెన పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ప్రవళిక, స్వరూప, నాగమణి, సునీతా, సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 24,**

తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" (ూౌతీతీఱజవ ూశ్రీఱజవ) కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీ గౌష్ ఆలం తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. దృష్టి లోపం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడానికి మరియు డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ ఉచిత పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను మంగళవారంనాడు సీపీ, పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఇతర పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్రైవర్ల భద్రతకు తమ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. "అరైవ్ అలైవ్" చొరవతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు."సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన కంటి చూపు చాలా ముఖ్యం. ప్రైవేట్ వాహనాలు, టిజిఆర్టిసి (ు+ాజ), ఆటోలు మరియు భారీ వాహనాల డ్రైవర్లందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు." కార్యక్రమ వివరాలు: కార్యక్రమం: డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరంతేదీ: ఫిబ్రవరి 27, 2026వేదిక: అస్త్ర కన్వెన్షన్ హాల్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్. నిర్వాహకులు: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాల్లోని డ్రైవర్లందరూ ఫిబ్రవరి 27న అస్త్ర కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీ లు వెంకటస్వామి , విజయకుమార్ , శ్రీనివాస్ , శ్రీనివాస జి, రమేష్, సతీష్ , రమేష్ , ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు , సృజన్ రెడ్డి , తిరుమల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**





రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఎరైవ్ హాలీవ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎరైవ్ హాలీవ్ కంపెయిన్ -2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 3000 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ కళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు. ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్, రమాదేవి,విజయ, రాకేష్, విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి - సీఎస్ కె.రామ కృష్ణ రావు

- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి-**

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని లిసి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లికరీంనగర్ కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిసీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ






శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

# మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**జిన్నారం/ నేషనలిస్ట్ వాయిస్ :**

గడ్డపోతారం మున్సిపల్ ఖాజీపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మమత నవీన్, గండి స్వప్న కుమార్ యాదవ్, అర్కాల్ సంధ్య సురేష్, నాయకులు మురళి యాదవ్, సమీర్, గణేష్, వరుణ్, బాలు, మహేష్, అశోక్, మాజీ వార్డు మెంబెర్ కురుమ కృష్ణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదానికి గురైన హోమ్ గార్డ్ కుటుంబానికి అండగా సీపీ గౌష్ ఆలం: రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేత

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదానికి గురైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మరోసారి నిరూపించారు. సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డుగా విధులు నిర్వహిస్తున్న శారద (48) కుటుంబానికి హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సైదాపూర్ పి.ఎస్.లో హోమ్ గార్డుగా పనిచేస్తున్న శారద , ఇటీవల తన విధులు ముగించుకుని భర్త శ్రీనివాస్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంలో శారద గారితో పాటు ఆమె భర్తకు కూడా తీవ్ర గాయాలయ్యాయి (కాళ్లు విరిగాయి). చికిత్స అనంతరం, ప్రస్తుతం వారు ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న సీపీ గౌష్ ఆలం తక్షణమే స్పందించి, వారి వైద్య ఖర్చులు మరియు ఇతర అవసరాల నిమిత్తం హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును శారద భర్త శ్రీనివాస్‌కు సీపీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జానిమియా, హెడ్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహం పేరుతో గృహాలు కూల్చే కుట్ర: సాయిచరణ్ గౌడ్

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

ఫిబ్రవరి 24: మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా రూ.5,000 కోట్ల ఖర్చుతో నిర్మించాలని ప్రణాళిక రచిస్తున్న గాంధీ విగ్రహం కోసం భూసేకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గాలని పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకుడు బాలాగోని సాయిచరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు కారణంగా సుమారు 500 కుటుంబాల గృహాలు కూల్చివేయబడే ప్రమాదం ఏర్పడిందని, ఇది ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని తీవ్రంగా విమర్శించారు.

**రేవంత్ ప్రభుత్వం దుర్మార్గ చర్యలకు తిరుగుబాటు**

మూసీ నది ఒడ్డున భారీ గాంధీ విగ్రహం నిర్మాణానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోందని సాయిచరణ్ గౌడ్ తెలిపారు. "రూ.5,000 కోట్లు ఖర్చు చేసి విగ్రహం పెట్టడం కంటే, పేదల గృహాలను కాపాడటం ముఖ్యం. అధిష్టానం మెప్పుకోవడానికి రోడ్డున పడేసే చర్య దుర్మార్గమైనది" అని ఆరోపించారు. పటాన్చెరు మండలంలోని బాలాగోని ప్రాంతంలో ఈ భూసేకరణ ప్రభావితమవుతున్న కుటుంబాలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


**500 కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం**

సుమారు 500 కుటుంబాలు ఈ ప్రాజెక్టు కారణంగా గృహాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సాయిచరణ్ గౌడ్ పేర్కొన్నారు. "గాంధీగాంధీ అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, గాంధీజీ స్ఫూర్తిని అనుసరించి పేదలను కాపాడాలి. భూసేకరణకు బదులు ప్రత్యామ్నాయాలు కనుగొనాలి" అని ఆయన కోరారు. బీఆర్ఎస్ యువనేతలు ఈ అంశంపై పోరాటంలో ముందుండనున్నారని తెలిపారు.

**ప్రజల సమస్యలు పరిష్కరించాలి: బీఆర్ఎస్ డిమాండ్**

ఈ సందర్భంగా మాట్లాడిన స్థానికులు, ప్రభుత్వం అణచివేతకు గురైన ప్రజల సమస్యలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాయిచరణ్ గక్షడ్ మీడియాతో మాట్లాడుతూ, "ఇలాంటి కుట్రలకు ప్రజలు ఎదుర్కొంటారు. బీఆర్ఎస్ ఎప్పటికీ ప్రజల పక్షంలో నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. సాయిచరణ్ గౌడ్ పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకుడు.





# పెట్రోల్ బంక్ ల్లో కానరాని ఉచిత సేవలు

**చిట్యాల ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలో ఉన్న పెట్రోల్ బంకులలో ఏడు ఉచిత సేవలు ఉండాలి కానీ బంకులలో కానరాని ఈ ఉచిత సేవలు పెట్రోల్ బంక్ ప్రారంభించిన నుండి బంకులలో స్వచ్ఛమైన తాగునీరు స్వచ్ఛమైన మరుగుదొడ్లు అత్యవసర సమయంలో ఫోను మాట్లాడకునేందుకు ఫోన్ సౌకర్యం వాహనాలకు ఫ్రీగా గాలిపెట్టే సదుపాయం బంకులో ఫిర్యాదుల పెట్టే పెట్రోల్ నాణ్యత కోసం ఫిల్టర్ పేపర్ అలాగే ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్ సౌకర్యాలు బంకులలో ఉండాలి కానీ మండలంలోని బంకులలో ఇలాంటి సౌకర్యాలు ఏ ఒక్క బంకులో కూడా కనిపించడం లేదు బంకులపై తనిఖీ వచ్చే అధికారులు కూడా చూసి చూడనట్టుగా మామూలు తీసుకుంటూ పట్టించుకోవడంలేదని వాహనదారులు ప్రజలు ఆరోపిస్తున్నారు వేసవికాలం సమీపిస్తుండటంతో వాహనదారులకు మంచినీరు వాహనాలకు చక్రాల్లో గాలి పెట్టేందుకు అలాగే బంకుల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు ఇప్పటికైనా బంకులలో తనిఖీలు నిర్వహించి బంకులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు




# 22వ డివిజన్ లో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ కేటాయింపు

## - మేయర్, కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్ బండ రమణారెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్ లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్ కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్ , వంగల పవన్ ,పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్ , వేముల చంద్రశేఖర్ , వెంకటేష్ లతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లతో కొత్త వెలుగులు

## 3మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు తొంగిచూస్తాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో జరిగిన తమ్మనవేణి మల్లమ్మ, పుట్ట స్వరూప, పుల్లీ బేగం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో కాలంగా నిరుపేదలు సొంతింటి కల కోసం ఎదురు చూస్తున్నారని, ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కలను సాకారం చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదల ఆత్మగౌరవాన్ని ప్రభుత్వం పెంచిందన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తికావస్తున్నాయని, పూర్తయిన ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగం పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నవాబ్ ఇబ్రహీం షేక్, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్రా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగినేని కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు నూనె సురేష్, దాడి మొండయ్య, టి.స్వరూప, ఆవుల నర్సయ్య, నిసర్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# 'నో హెల్మెట్ - నో పెట్రోల్

## - చిట్యాల పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన

**చిట్యాల ఫిబ్రవరి 24 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'అరివే ఆలివ్' కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని పెట్రోల్ పంపుల వద్ద చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ సూచన మేరకు బంకుల్లో అస్లాం లాల్ సింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపుల వద్ద "నో హెల్మెట్ - నో ఫ్యూయల్" (హెల్మెట్ లేనిదే పెట్రోల్ లేదు) అనే స్టిక్కర్లను అతికించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని బంక్ యజమానులకు మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరియు వాహనదారుల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ అధికారులు కోరారు. ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు మరియు పెట్రోల్ బంక్ యజమానులు పోలీసులకు సహకరించి ప్రమాద రహిత సమాజానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.




# పేరం శివ నాగేశ్వరావును మర్యాద పూర్వకంగా కలిసిన మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 24**



భారత ప్రభుత్వ ఎమ్ ఎస్ ఎమ్ ఈ నేషనల్ వైస్ చైర్మన్ పేరం శివ నాగేశ్వర రావు గౌడ్ ను ఇటీవల మద్దిశెట్టి సామెలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని చిరు వ్యాపారులు, వెనుకబడిన కులాలు, నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించి, రుణాలు మంజూరు చేయాలనే అంశంపై చర్చించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు గవర్నమెంట్ క్లబ్‌లో పేరం శివ నాగేశ్వర రావు ని కలిసి, అర్హులైన కొంతమంది నిరుద్యోగులు మరియు చిరు వ్యాపారుల జాబితాను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుద్యోగులు, చిరు వ్యాపారులు, అన్నగారిన వర్గాలు, బహుజనులు అభివృద్ధి చెందే విధంగా తమ వంతు సహకారం అందిస్తామని నాగేశ్వర రావు హామీ ఇచ్చారు మద్దిశెట్టి సామెలు మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎమ్ ఎస్ ఎమ్ ఈ) వర్కర్స్ బోర్డు నేషనల్ డైరెక్టర్



# గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కు మాజీ సర్పంచ్ రాజకుమార్ శుభాకాంక్షలు

**జిన్నారం / నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా: పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మహేష్ గౌడ్ పదవికి ఎన్నికైన నూతన నాయకుడికి, మరియు కౌన్సిలర్లకు, మల్లేష్, సురేందర్ గౌడ్ కు మాజీ సర్పంచ్ రాజకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన రాజకుమార్, "వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మీరు మున్సిపాలిటీ అభివృద్ధికి చేసే కృషి అందరినీ ఆకర్షిస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల పరిపాలనలో మైలురాళ్లు నిక్షిపించాలని రాజకుమార్ సూచించారు. "గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల ప్రశ్నలకు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజలతో సమీపంగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి" అని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, సభ్యులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. మాజీ సర్పంచ్ రాజకుమార్ ప్రసంగం అందరినీ ప్రేరేపించింది. గడ్డపోతారం మున్సిపాలిటీలో రాజకీయ సామరస్యం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.






# ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా కొనసాగుతున్న దోపిడీలను అరికట్టాలి

## - ఏ వి ఎస్ పి.మల్లుదొర

**భద్రాద్రి కొత్తగూడెం (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) 24.**

అధ్యక్షుడు బృందంతో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇస్తూ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా కొనసాగుతున్న దోపిడీలను అరికట్టాలి డిమాండ్ చేశారు ఆ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు అక్రమ దారులకు వంత పలుకుతూ చూసి చూడనట్టుగా వ్యవహరించే పరిస్థితి ఉందని అన్నారు ఆదివాసి ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించిన అట్టి ఆశ ఆదివాసులకు నిరాశగానే మిగులుతుందని వాపోయారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా కొందరి గిరిజనేతరుల కబ్జాలో పదులు సంఖ్యలో ప్రభుత్వ భూములు ములుగుతున్న అట్టి భూములను ప్రభుత్వ అదినంలో స్వాధీనపరచుకోవడంలో విపలవం అవుతున్నారని ఎల్టిఆర్ కేసులు నమోదు చేయడానికి మండల అధికారులు మొగ్గు చూపటం లేదని ఆదివాసిల సమస్యలు పట్ల పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అదేవిధంగా షెడ్యూల్ ప్రాంత వాసులకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ చట్టాలకు లోబడి అధికారులు పనిచేసే విధంగా మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు అదేవిధంగా ఏజెన్సీలో ఆదివాసిల పలు సమస్యలకి పరిష్కారం చూపాలని కోరారు విచ్చలవిడిగా దుమ్ముగూడెం ప్రాంతం లో ఇసుక దోపిడి జరుగుతుందని అదేవిధంగా మట్టి దోపిడి జరుగుతుంది అట్టి వాటిని అరికట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఏవీఎస్పీ డివిజన్ నాయకులు కారం గోపాల్ కూరం బొరయ్య తెల్లం రవిరాజ్ తదితరులు



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656